జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 13 సంచిక 291 విశాఖపట్నం | బుధవారం 07 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00




### కేసీఆర్ ఢిల్లీ వెళ్లినా..

## న్యాయం మావైపే..

అమరావతి: తెలంగాణ కడుతున్న అక్రమ ప్రాజెక్ట్‌లపై కేంద్రం, కేఆర్‌ఎంబీ వద్ద వాదనలు వినిపిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కేఆర్‌ఎంబీ మీటింగ్ వదిలి కేసీఆర్ ఢిల్లీ వెళ్తే ఏమవుతుంది? అని సజ్జల ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లినా... న్యాయం మావైపే ఉందని ఆయన అన్నారు. కేఆర్‌ఎంబీ మీటింగ్‌కు వచ్చి తెలంగాణ తమ వాదన వినిపిస్తే బాగుంటుందని ఆయన కోరారు. సమస్య ఇక్కడే పరిష్కారం అయ్యేది.. ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం ఏముంది? అని అన్నారు. న్యాయబద్ధ హక్కు కోసం కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సజ్జల తెలిపారు. కేఆర్‌ఎంబీ పక్షపాతంగా వ్యవహరిస్తోందని సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. తెలంగాణ కడుతున్న అక్రమ ప్రాజెక్ట్‌లు కేఆర్‌ఎంబీకి కనిపించడం లేదా? అని నిలదీశారు. విద్యుత్ పేరుతో అక్రమంగా నీటిని వృథా చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ సగం వాటా అడగడం అసంబద్ధం అని ఆయన విమర్శించారు. (మిగతా 2లో..)

### 104 కాల్ సెంటర్..

# వన్ స్టాప్ సొల్యూషన్ కావాలి:జగన్



అమరావతి, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఫీవర్ సర్వే నిరంతరాయంగా జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. జ్వరం లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేసి, వైద్య సేవలందించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. నోటిఫై చేసిన ఆస్పత్రులను పర్యవేక్షించాలని, ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 104 కాల్ సెంటర్.. వన్ స్టాప్ సొల్యూషన్ కావాలని, థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం జగన్ పేర్కొన్నారు. వ్యాక్సినేషన్ సెకండ్ డోస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**నకిలీ విత్తనాలను అడ్డుకోవడానికి గట్టి చర్యలు**

జులై 9 నుంచి 23 వరకు రైతు భరోసా చైతన్య యాత్రలు చేపట్టాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఆర్‌బీకేల విధివిధానాలు, సీఎం యాప్ పనితీరు, ఈ-క్రాపింగ్, వ్యవసాయ సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎం జగన్ తెలిపారు. విత్తనాల నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు పరిశీలనలు చేయాలని, నకిలీ విత్తనాలను అడ్డుకోవడానికి గట్టి చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం**

జగనన్న పచ్చతోరణం కార్యక్రమంపై దృష్టి పెట్టాలని, విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా సాగాలని సీఎం జగన్ పేర్కొన్నారు. డిసెంబర్‌కల్లా 4,024 గ్రామాలకు ఫైబర్ కనెక్షన్ అందుతుందని, ఆ సమయానికల్లా ఆయా పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు సిద్ధం కావాలన్నారు. పట్టణాల్లో మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమంపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. అర్హులైన వారికి 90 రోజుల్లోగా ఇంటి పట్టాలు ఇవ్వాలని సూచించారు.

(మిగతా 2లో..)



## హైకోర్టుకు జిల్లా జడ్జీల లేఖ

అమరావతి,జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: తమ అనుమానాన్ని నివృత్తి చేయాలని కోరుతూ హైకోర్టుకు జిల్లా జడ్జిలు లేఖ రాశారు. ఏపీలో ప్రజాప్రతినిధులపై ఉన్న పలు కేసులకు సంబంధించి అప్పీల్స్‌ను స్పెషల్ కోర్టులో విచారించే అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు కింద కోర్టుల్లో శిక్షలు పడితే, హైకోర్టుకు అప్పీల్స్‌కు రావటంతో తమ కోర్టుల్లో విచారణ చేయాలా అని హైకోర్టుకు జిల్లా జడ్జీలు లేఖ రాశారు. దీనిపై సమయం కావాలని పీపీ కోరడంతో ఈ నెల 15కి వాయిదా వేసింది.

### కోవిడ్ మరణ పరిహారం కోసం

# పోర్టల్ ప్రారంభం



న్యూఢిల్లీ,జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్-19 మరణ పరిహారం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓ పోర్టల్‌ను ప్రారంభించారు. కోవిడ్ వల్ల కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రజలు ఆర్థిక సహాయం కోసం ఈ పోర్టల్‌ను ఆశ్రయించాలని ఆయన పేర్కొన్నారు. బాధితులు ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న అనంతరం, ఢిల్లీ ప్రభుత్వ ప్రతినిధులు వారి ఇళ్లను సందర్శిస్తారని సీఎం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను కలిసినప్పుడు ప్రభుత్వ ప్రతినిధులు హుందాగా వ్యవహరించాలని, సరైన పత్రాలు లేని పక్షంలో వారికి సాయపడాలని, ఈ క్రమంలో వారి నుంచి డబ్బులు ఆశించరాదని సీఎం సూచించారు. కోవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయి ఉంటే, ఎట్టి పరిస్థితుల్లోనూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందాలని కేజ్రీవాల్.. అధికారులకు స్పష్టం చేశారు. కాగా, కోవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ 50 వేల పరిహారాన్ని, అలాగే కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలకు.. కోవిడ్ కారణంగా అనాథలుగా మిగిలిపోయిన పిల్లలు నెలకు రూ 2,500 చొప్పున స్టైఫండ్‌ను ఇవ్వనున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది.

# నేడే కేబినేట్ విస్తరణ..



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ముహూర్తం ఖరారైంది. బుధవారం సాయంత్రం 6 గంటలకు కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అయితే, మంత్రివర్గంలో మార్పులు, చేర్పుల గురించి ఉత్కంఠ కొనసాగుతోంది. యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులు, అగ్ర వర్ణాలు ఇలా... ఎవరికి ఎన్ని పదవులు లభిస్తాయోనే విషయంపై రకరకాల ఊహాగానాలు వస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వంలోని అత్యున్నత వర్గాలు జాతీయ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం, నూతన మంత్రివర్గంలో బడుగు, బలహీన, తాడిత, పీడిత, వంచిత, ఆదివాసీ, అణగారిన వర్గాలకు పెద్ద పీట వేయబోతున్నట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యం లభించబోతోందని తెలుస్తోంది. రాష్ట్రాలవారీగా తక్కువ జనాభాగల సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇతర వెనుకబడిన వర్గాలు (ఓబీసీ)లకు చెందిన 20 మందికి పైగా కొత్త మంత్రివర్గంలో కనిపించే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. అదేవిధంగా ఎస్సీలు, గిరిజనులు కూడా చెప్పుకోదగ్గ వాటాను పొందుతారని సమాచారం. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, కొత్త మంత్రుల వయసు చాలా తక్కువ ఉండబోతోందని తెలుస్తోంది. యువ నేతలకు మంచి అవకాశం దొరకబోతోందని చెప్తున్నారు. (మిగతా 6లో..)



### సేవా రంగంలో పెరగనున్న కొలువులు : అశోక్ గెహ్లాత్

జైపూర్ : రరాబోయే కొన్నేండ్లలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఫిట్టర్లకు గ్రామీణ ప్రాంతాల్లోనూ డిమాండ్ పెరుగుతుందని రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాత్ అన్నారు, ఈ విభాగాల్లో గ్రామీణ యువతకు శిక్షణ ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. యువతకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన శిక్షణా సంస్థలను ఎంపిక చేయాలని సూచించారు. పలు నైపుణ్యాల్లో శిక్షణ ద్వారా యాచకులకు ఉపాధి సమకూర్చుతున్న అధికారులను సీఎం ప్రశంసించారు. నగరాల్లో యాచక వృత్తికి స్వస్తిపలికేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. యాచకులు శిక్షణలో నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధిని పొందేలా ఈ పథకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని కోరారు.






# కుప్పకూలిన ఫ్లైఓవర్..

### ఇద్దరు మృతి, ముగ్గురికి గాయాలు..



విశాఖపట్నం, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖపట్నంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. అనకాపల్లి జాతీయ రహదారి వద్ద ప్రమాదం జరిగింది. హైవే విస్తరణలో భాగంగా జలగలమధుం జంక్షన్ సమీపంలో నిర్మిస్తున్న కొత్త ఫ్లైఓవర్ కుప్పకూలింది. దాని సైడ్ బీమ్‌ల కింద కారు, ఓ ట్యాంకర్ లారీ నుజ్జునుజ్జయ్యాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు(బాలుడు, యువకుడు) మృతి చెందగా.. మరో ముగ్గురు గాయాలతో బయటపడ్డారు. అటు లారీ డ్రైవర్‌కు కూడా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా, విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకొని సహాయ కార్యక్రమాలను చేపడుతున్నారు

# గ్రామీణ నీటి సరఫరా పై జిల్లాస్థాయి ప్రణాళిక కమిటీ సమావేశం





ఒంగోలు జూన్ 6 (ప్రజా పాలన) :గ్రామీణ ప్రాంతాల్లో 5.09 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడానికి ప్రణాళిక రూపొందించామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. జల జీవన్ మిషన్ కింద గ్రామీణ నీటి సరఫరా పై జిల్లాస్థాయి ప్రణాళిక కమిటీ సమావేశం మంగళవారం ప్రకాశం భవనం లోని కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది.జల జీవన్ మిషన్ కింద గ్రామాల లో ప్రతి గృహానికి సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం తో పనిచేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 5.09 లక్షల గృహాలకు నీరు అందించాలని .889.44 కోట్ల తో ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపాము. నీటి సరఫరా వ్యవస్థ నిర్మాణం కోసం 36.97 కోట్ల తో ప్రణాళిక రూపొందించగా, 490.20 కోట్ల తో పైప్ లైన్ల నిర్మాణం చేపట్టాలని, 190.70 కోట్ల తో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాలని ప్రణాళిక రూపొందించాము. నూతనంగా నీటి వనరుల ఏర్పాటు కోసం 56.17 కోట్లు, కొత్త గా ట్యాంకులు నిర్మించడానికి.44.41 కోట్లు, మరో .70.99 కోట్లు అనుబంధం గా వివిధ పనులకు నిధులు వెచ్చించాలని సమగ్ర ప్రణాళికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు పంపించిన విషయాలను కలెక్టర్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ కింద 2024 సంవత్సరం వరకు 527.17 కోట్లు మంజూరు చేస్తూ అధికారికం గా అనుమతులు వచ్చాయి. జల వనరులు తక్కువగా ఉన్న ప్రకాశం జిల్లా లో తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ చెప్పారు. అందుబాటు లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జల జీవన్ మిషన్ కింద రానున్న మార్చి నాటికి ఒక లక్ష, 62వేల, 330 గృహాలకు నీటి కనెక్షన్ లు ఇవ్వడానికి .227.27 కోట్లు వెచ్చించాలని ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ఈ పనులు ఇప్పటివరకు 11.66 శాతం పురోగతి లో ఉన్నాయి. గడిచిన మూడు నెలలలో 3.03 కోట్ల నిధులు వెచ్చించి 18,930 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇచ్చాము. వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల లోని ప్రజలకు జల జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలి. పైపులైన్ల నిర్మాణం లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. నిర్మాణ పనుల పరిశీలనకు సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. వారంతా నిరంతరం పర్యవేక్షించేలా చూడాలన్నారు. ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యతను గుర్తించే ల్యాబ్ లు సమర్థంగా పనిచేయాలన్నారు. గతేడాది లక్ష్యంలో 65.04 శాతం పురోగతి సాధించిన విషయాలను కలెక్టర్ గుర్తు చేశారు. 260.19 కోట్ల నిధులతో 95,456 గృహాలకు ట్యాప్ కనెక్షన్ లు ఇవ్వగలిగామని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టి. ఎస్. చేతన్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్ధన్ఆలీ, జడ్పీ సీఈఓ దేవానందరెడ్డి, డ్వామా పి.డి. శీనారెడ్డి, డిఆర్డీఏ పిడి బి.బాబురావు, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ మహేశ్వరరావు, పాల్గొన్నారు.





## ఇకపై పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితితో కలిసి నడవనున్న రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

విశాఖపట్నం (ప్రజాపాలన ప్రతినిధి ) :బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థలన్నీ ఒకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి CWC మెంబర్ సీతామహాలక్ష్మి బహుజన,పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలు(PARS),రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (R.E F)ఆశయాలు ఒకటే అయినందున PARS,REF తో కలిసి పనిచేయటానికి సంతోషం గా ఉందన్నారు. ఈ సందర్బంగా విశాఖపట్టణం లో స్నేహ కార్యాలయము లో జరిగిన కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS),రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (R.E F) లు ఇకముందు బహుజనుల సమస్యలపై ,బహుజనులకు రాజ్యాధికారం సాధించేవరకు కలిసి పోరాడతాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి కి మద్దతు తెలియజేయు నిమిత్తం అనంత పూర్ జిల్లా నుండి వచ్చిన REF రాయలసీమ అధ్యక్షుడు MD. నాగభూషణ బాబ్జీ ,REF ముఖ్యనాయకులతో కలసి విశాఖ పట్నం లోని స్నేహ కార్యాలయములో PARS CWC మెంబర్ సీతామహాలక్ష్మి బహుజన గారితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఆంధ్ర యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ అధ్యక్షుడు, కోస్తాంధ్ర REF కన్వీనర్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ అసిస్టెంట్ రిజస్ట్రార్ Dr.G.రవి కుమార్ ,S.వీర కుమార్(ఆంధ్ర యూనివర్సిటీ) ,ఫిషర్ మాన్ కమ్యూనిటీ జనరల్ సెక్రెటరీ, లక్ష్మణ్ బాబు(ఆంధ్ర యూనివర్సిటీ),బాబా గౌస్,బాబా ఖాదర్, బాబా ఫక్రుద్దీన్,హర్ష వర్ధన్ మరియు యామిని పద్మ ,జిల్లా అధ్యక్షురాలు (REF) తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో REF నాయకులకు సీతామహాలక్ష్మి బహుజన స్వాగతం పలికారు.పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలను వారికి వివరించారు. PARS కి సంపూర్ణ మద్దతు తెలియజేసిన REF నాయకులను ఆమె హృదయ పూర్వకంగా గా అభినందించారు ..ఈ సమావేశానికి స్నేహ బ్యాంక్ డైరెక్టర్ %.పున్నరావు అధ్యక్షత వహించారు..

# ఐదు దశాబ్దాల కలను సాకారం చేసిన మంత్రి కొడాలి నాని

### గుడివాడకు తలమానికంగా ఆర్టీసీ బస్టాండ్

### రూ. 21.31 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభం

గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి జూలై 6: గుడివాడ ప్రాంత ప్రజలకు గత ఐదు దశాబ్దాల పాటు కలగా మిగిలిన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణాన్ని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సాకారం చేసిన ఘనతను దక్కించుకున్నారు. గుడివాడ నియోజకవర్గానికి ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఎక్కువ సార్లు ఎన్నికల హామీగా ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిలిచి ఉండడం విశేషంగా చెప్పవచ్చు. గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను 1959 వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఎటువంటి భవనాల నిర్మాణం కూడా జరగలేదు . కేవలం బస్టాప్ ను తలపించేలా ఆర్టీసీ బస్టాండ్ ఉండేది. 1963 లో బస్సుల నిర్వహణ, మరమ్మతులు చేసేందుకు గ్యారేజ్ ను ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 1971 వ సంవత్సరంలో బస్టాండ్ కాంప్లెక్స్ ను నిర్మించారు. 1998 లో దేవాదాయశాఖ పరిధిలోని కొంత స్థలాన్ని కొనుగోలు చేసి గ్యారేజ్ ను విస్తరించారు. ఇలా 62 ఏళ్ళలో ఒక్కొక్కటిగా సమకూరుతూ ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు వచ్చినప్పటికీ ప్రయాణీకులకు మాత్రం మెరుగైన సౌకర్యాలను కల్పించలేని పరిస్థితులు దాపురించాయి. గత 60 ఏళ్ళలో ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయి. చుట్టుపక్కల అపార్ట్ మెంట్స్ , పెద్దపెద్ద భవనాలు వెలిశాయి. విశాలమైన ఎత్తైన రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థలు వచ్చాయి. అయితే బస్టాండ్ మాత్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో కొద్దిపాటి వర్షం కురిసినా పరిసర ప్రాంతాల నుండి పెద్దఎత్తున వర్షపునీరు పల్లంగా ఉండే బస్టాండ్ ను ముంచెత్తుతోంది. ప్రయాణీకులు రోజుల తరబడి మోకాలి లోతు నీటిలో నిలబడి బస్సుల్లోకి ఎక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇదిలా ఉండగా గుడివాడ నియోజక వర్గానికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం అంశం రాజకీయ పార్టీల మేని ఫెస్టోలో కన్పించేది. అధికారంలోకి వచ్చిన ఏ రాజకీయ పార్టీ గుడివాడ బస్టాండ్ నిర్మాణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యేగా ప్రస్తుత మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) గెలుపొందినప్పటికీ ఆ రెండుసార్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగింది. 2014 ఎన్నికల నాటికి కొడాలి నాని వైసీపీలో చేరడం జరిగింది. ఆ పార్టీ నుండి కూడా ఎమ్మెల్యేగా గెల్చినప్పటికీ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2019 ఎన్నికల నాటికి వరుసగా నాల్గవసారి కొడాలి నాని ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు వైసీపీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కేబినెట్ లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. దీంతో బస్టాండ్ ను నిర్మించడమే లక్ష్యంగా మంత్రి కొడాలి నాని పనిచేస్తూ వచ్చారు. బస్టాండ్ ను నిర్మించడానికి అవసరమైన నిధులను ఆర్టీసీ మంజూరు చేసే పరిస్థితి లేదని గుర్తించిన మంత్రి కొడాలి నాని నేరుగా సీఎం జగన్మోహనరెడ్డిని కలిసి ప్రభుత్వ నిధులను మంజూరు చేయాలని కోరారు. ఇందుకు అంగీకరించిన సీఎం జగన్ రూ.21.31 కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో బస్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర రవాణా, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పేర్ని



వెంకట్రామయ్య (నాని) తో కలిసి భూమిపూజ, శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో అధునాతన హంగులతో ఏడెనిమిది నెలల్లో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కానుంది. గుడివాడ ప్రాంత ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కూడా సమకూరనున్నాయి. అధునాతన బస్టాండ్ నిర్మాణం ద్వారా గుడివాడ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం కలిగిందంటున్న మంత్రి కొడాలి నాని రాజకీయ జీవితానికి ఇదే ఆర్టీసీ బస్టాండ్ మణిహారంగా నిలవనుంది.

# 104 కాల్ సెంటర్..

## వన్ స్టాప్ సొల్యూషన్ కావాలి:జగన్

(మొదటి పేజీ తరువాయి)

**ఈనెల 8న రైతు దినోత్సవం నిర్వహిస్తున్నాం**

ఆర్వోఎఫ్ఆర్ కింద పంపిణీ చేసిన భూముల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, హార్టికల్చర్, సెరికల్చర్‌లు ఆయా భూముల్లో సాగయ్యేలా చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఈనెల 8న రైతు దినోత్సవం నిర్వహిస్తున్నామని, 22న వైఎస్ఆర్ కాపునేస్తం, 29న జగనన్న విద్యాదీవెన అమలు చేస్తామని సీఎం జగన్ తెలిపారు.

## దోమల నివారణపై 104 సంచార వైద్య శిబిరంలో అవగాహన

కోడూరు, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి:

**దోమల వ్యాప్తి నియంత్రణ ద్వారా జ్వరాలు దూరం**

వర్షాకాలంలో మురుగు వ్యర్థాల నుండి దోమల వ్యాప్తిని నియంత్రించుట వల్ల ప్రజలు జ్వరాల బారిన పడకుండా ఉంటారని 104 సంచార వైద్య విభాగం వైద్య అధికారిని యల్ వి కిరణ్ బేడీ అన్నారు. కోడూరు శివారు నరసింహా పురంలో అరబిందో ఫార్మా కంపెనీ వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 104 సంచార వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. 104 మచిలీపట్నం ఆపరేషనల్ ఎగ్జిక్యూటివ్ టి అనిల్ కుమార్ సూచనలతో ఈ శిబిరంలో జూలై మాసం డెంగ్యూ వ్యతిరేక దినోత్సవాల సందర్భంగా డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమలు వ్యాప్తి చెంది ఒకరి నుండి మరొకరిని అవి కుట్టడం ద్వారా ఈ డెంగీ వ్యాధి వస్తుంది అన్నారు. జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు వారి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యాధికారిణి కిరణ్ బేడీ ప్రజలకు వివరించారు. అనంతరం 104 సంచార వైద్య సేవలను నిర్వహించి బీపీ షుగర్ పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో ఏఎన్ఎంలు టి. సుమా రాణి, కె.రామలక్ష్మి, 104 కోడూరు మండల డీఈవో, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎంఆర్పీ, ఇతర ఉల్లంఘనలపై రాష్ట్రవ్యాప్తంగా 3 వేల 337 కేసులు నమోదు చేశాం:మంత్రి కొడాలి నాని

**గత 3 నెలల్లో రూ.3.60 కోట్ల స్టాంపింగ్ ఫీజులు**

**రూ.1.94 కోట్ల కాంపౌండింగ్ ఫీజులు వసూలు చేశాం**



గుడివాడ, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో తూనికలు, కొలతల శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని, 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు నెలల్లో ఎంఆర్పీ, ఇతర ఉల్లంఘనలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 3 వేల 337 దుకాణాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడలో తూనికలు, కొలతల శాఖ పనితీరుపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరంలో గత మూడు నెలల కాలంలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో రూ. 3 కోట్ల 60 లక్షల 15 వేల 117 ల స్టాంపింగ్ ఫీజు వసూలైందని చెప్పారు. అలాగే 2021-22 ఆర్థిక సంవత్సరంలో మూడు నెలల కాలంలో రూ. ఒక కోటి 94 లక్షల 62 వేల 200 ల కాంపౌండింగ్ ఫీజులు వసూలయ్యాయని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో రూ.12 లక్షల 17 వేల 200 లు, విజయనగరం జిల్లాలో రూ. 10 లక్షల 01 వేల 700 లు, విశాఖపట్నం జిల్లాలో రూ . 27 లక్షల 63 వేల 100 లు, తూర్పుగోదావరి జిల్లాలో రూ. 16 లక్షల 31 వేల 500 లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ. 14 లక్షల 11 వేల 000 లు, కృష్ణాజిల్లాలో రూ.21 లక్షల 81 వేల 000 లు, గుంటూరు జిల్లాలో రూ .14 లక్షల 58 వేల 100 లు, ప్రకాశం జిల్లాలో రూ.14 లక్షల 83 వేల 000 లు, నెల్లూరు జిల్లాలో రూ. 8 లక్షల 33 వేల 000 లు, చిత్తూరు జిల్లాలో రూ.16 లక్షల 75 వేల 000 లు, వైఎస్సార్ కడప జిల్లాలో రూ.12 లక్షల 90 వేల 500 లు, అనంత పురం జిల్లాలో రూ.13 లక్షల 82 వేల 100 లు, కర్నూలు జిల్లాలో రూ.11 లక్షల 35 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులు వసూలయ్యాయని కొడాలి నాని తెలిపారు.

## ఆలయ భూములకు కౌలు వేలం:ఆలయ ఈవో జి. నరసింహామూర్తి



పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రామంలోని శ్రీ లింగోద్భవస్వామివారి దేవస్థానమునకు చెందిన పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామంలో గల య.9-95 సెంట్ల మాగాణి భూమిని కౌలు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో జి. నరసింహ మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి కలిగిన రైతులు ముందస్తుగా రొక్కం చెల్లింపు చేయు నిబంధనలతో వల్లభరావుపాలెం గ్రామంలో గల శ్రీ ఓంకారేశ్వరస్వామివారి దేవస్థాన ఆవరణలో ఈ నెల 7 వ తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంపాట దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో కవులు వేలం పాట జరుగుతుందని చెప్పారు.ఆసక్తి కల రైతులు ప్లాట్ కి రూ 5,000చొప్పున చెల్లించి పాటలో పాల్గొనవచ్చుని ఈఓ తెలియజేశారు.

### కేసీఆర్ ఢిల్లీ వెళ్లినా..

# న్యాయం మావైపే..

(మొదటి పేజీ తరువాయి)

విభజన జరిగినప్పుడే ఎవరి వాటా ఏంటనేది నిర్ణయించారని సజ్జల గుర్తు చేశారు. ఇక ఈ సమస్యంతా చంద్రబాబు వల్లే వచ్చిందని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ఆరోజు తెలంగాణ ప్రాజెక్టులపై మాట్లాడి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని అన్నారు. నాడు పారిపోయిన చంద్రబాబు ఇప్పుడు వచ్చి సీఎంని విమర్శించడం అర్థరహితమని, కృష్ణా జలాల గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు.

## మాదిగల రిజర్వేషన్‌లను ఎనలేని కృషి..



గన్నవరం, జూలై 6 (ప్రజాపాలన ప్రతినిధి): పది సంత్సరాల రిజర్వేషన్లు నేటికి కొనసాగుతున్నాయంటే బాబు జగజ్జీవన్ రామ్ పార్లమెంట్ లో చూపిన చొరవే కారణమని ఎమ్మార్పీఎస్ గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ మంద వేణుబాబు మాదిగ అన్నారు. గన్నవరం టౌన్ లో బాబుజగ్జీవన్ రామ్ 35 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత జగజ్జీవన్ రామ్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఎమ్ ఈ ఎఫ్ కృష్ణ జిల్లా కార్యనిర్వాహన అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్ బాబు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ సుదీర్ఘ పార్లమెంటరీ నాయకుడుగా కొనసాగేరని, కేంద్రంలో అనేక శాఖలలో మంత్రిగా పనిచేసి ప్రతి శాఖలోను తనదయిన ముద్ర వేశారని ముక్యంగా రక్షణ శాఖలో ఆయన చూపిన తెగువ దేశానికే గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజవర్గ ఏం ఈ ఎఫ్ అధ్యక్షుడు బొకినెల కోటేశ్వరరావు గన్నవరం టౌన్ అధ్యక్షుడు కాకర్లమూడి సతీష్ మాదిగ ,కార్యదర్శి తిరివీది కిషోర్ మాదిగ ఎమ్ ఈ ఎఫ్ నాయకులు దేవరపల్లి ఏసుబాబు బాపులపాడు మండల ఇంచార్జ్ చౌటపల్లి సుదీర్ మాదిగ ,విజయవాడ రురల్ మండల నాయకుడు పోరిటి గడ్డ దేవదాసు మాదిగ మొదలగువారు పాల్గొన్నారు

# ఎక్కడ ఉన్నా.. నా మనసు మాత్రం... ఇక్కడే ఉంటుంది..!





- ప్రజాసంక్షేమం కోరే మంచి మనసుంటే చాలు.. పదవులు ముఖ్యం కాదు...
- ఆ కోవకు చెంది, ప్రజా సంక్షేమం కోరే నాయకుడే...యడం బాలాజీ
- కథలు అందరూ చెప్తారు.. కన్నీళ్లు కొందరే తుడుస్తారు...!
- బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా,ప్రజాసంక్షేమాన్ని కోరిన బాలాజీ
- అధికారంలో ఉన్న పార్టీ నేతలు ఎవరూ పట్టించుకోలేదు
- ఆరోపణలు చేసినా,అపనిందలు వేసినా,టీడీపీ నాయకులందరి మంచే కోరారు
- టీడీపీ నాయకులు,కార్యకర్తలలో నూతనఉత్సాహం,టీడీపీ పట్ల ప్రజల్లో పెరిగిన అభిమానం
- యడంచినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఆనందయ్య మందు ఉచితంగా పంపిణీ
- బాలాజీ స్ఫూర్తితో,ఆనందయ్య మందు పంపిణీ చేసిన మరికొందరు





చీరాల(ఒంగోలు),జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తున్న సమయంలో పదవిలో ఉన్నవారు, అధికార పార్టీ నేతలెవరూ పట్టించుకోకపోయినా చీరాల ప్రజల సంక్షేమమవే లక్ష్యంగా, కరోనా నివారణ కై నెల్లూరు కృష్ణపట్నం ఆనందయ్యమందును చీరాలకు తెప్పించి, మూడు సార్లు వరుసగా ఉచితంగా, ప్రజలందరికి అందేలాకృషి చేసి బాధ్యత కలిగిన నిజమైన ప్రజా ప్రతినిధిగా చీరాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి యడం బాలాజీ వ్యవహరించి, ప్రజలకు మంచి చేయాలంటే పదవులు ముఖ్యం కాదని, మంచి మనసుంటే చాలని నిరూపించారు. కరోనా మహమ్మారి కబళించి వేస్తుంది.. బతుకుతామో... చస్తామో....అన్న భయాందోళనలో ప్రజలున్నా, పట్టించుకునే నాధుడే లేరు.ఏదైనా కర్మ జాలక, కరోనా వస్తే ప్రైవేట్ ఆస్పత్రులకు,లక్షలు ఖర్చుపెట్టలేక ప్రాణాలు కోల్పోతున్న దుస్థితి.నెల్లూరు కృష్ణపట్నం సమీపంలో ఆనందయ్య మందు తెచ్చుకోవాలన్నా, కర్ఫ్యూ వేళలు వెళ్లి రావటం కష్టం, ఒకరోజు అక్కడే ఉండాలంటే..ఖర్చులకు డబ్బులు లేక,ఇబ్బంది పడే, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు యడం బాలాజీ ఆశాజ్యోతిగా, ఆనందయ్య మందు తెప్పించి,వేలమందికి పంపిణీ చేసి,ఆపద్బాంధవుడుగా, నిజమైన ప్రజాసంక్షేమంకోరే నాయకునిగా నిలిచారు.

- యడం బాలాజీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు

చీరాల నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన లక్ష్యంగా, స్వర్గీయ యడం చినరోశయ్య జ్ఞాపకార్ధం,ఆయన ఆశయాల సాధనకు యడం బాలాజీ ఫౌండేషన్ ఏర్పాటుచేసి, పలు సేవాకార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం.ప్రత్యేకించి కరోనా మహమ్మారి నివారణకై, నెల్లూరు కృష్ణపట్నం నుండి ఆనందయ్య మందును భారీగా తెప్పించి, చీరాల నియోజకవర్గ ప్రజలందరికీ పంచాలనే లక్ష్యంతో, వరుసగా మూడుసార్లు ముంతావారి సెంటర్ ఎన్ వి ఎన్ అండ్ ఎన్ జె ఆర్ కళ్యాణమండపంలోను,పేరాల టిడిపి కార్యాలయంలోనూ, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ వస్త్ర వ్యాపారస్తులకు, గుమస్తాలకు, ఆనందయ్య మందును పంపిణీ చేసిన ఘనత యడం బాలాజీ కే దక్కుతుంది అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. యడం బాలాజీని స్ఫూర్తిగా తీసుకుని, చీరాలలో మరికొందరు ఆనందయ్య మందు పంపిణీ చేశారన్న మాట వాస్తవం.

- అధికారంలో ఉన్నవారు ఏం చేస్తున్నారో...!?

అధికార పార్టీలో ఉన్న నేతలు ఎవరూ కూడా, ప్రజా సంక్షేమాన్ని కోరి, కరోనా మహమ్మారి నివారణకై ఆనందయ్య మందు పంపిణీ చేద్దామన్న ఆలోచన చేయకపోవడం కడుశోచనీయం. అధికార పార్టీలోని వర్గాలే ఒకరిపై మరొకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడమే తప్ప ఒంగోలులో నేతలు చేస్తున్నట్లుగా,ఆనందయ్య మందు పంపిణీ చేద్దామన్న ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరం.

- ఎక్కడ ఉన్నా నా మనసు మాత్రం ఇక్కడే ఉంటుంది,

వ్యాపార లావాదేవీల నేపథ్యంలో, టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యడం బాలాజీ, అమెరికాలో ఉన్నా కూడా, తన మనసంతా చీరాల ప్రజల మీద, చీరాల నియోజకవర్గంపై ఉంటుందని, ఆనందయ్య మందు పంపిణీ చేయించడంని బట్టి నిరూపితమైంది.తెలుగుదేశం పార్టీలో సైతం ఆధిపత్యపోరుకోసం, బాలాజీపై లేనిపోని నిందలువేస్తూ, గోతి కాడ గుంటనక్కల్లా పలువురు టిడిపి నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నా కూడా, అపనిందలు వచ్చినా,ఆరోపణలు చేసినా, ఏ మాత్రం పట్టించుకోకుండా, పార్టీ బలోపేతానికి చాపకింద నీరులా, తన పని తాను చేసుకుంటూ తనవంతు కృషి చేస్తూ,యడం బాలాజీ ముందుకు పోతున్నారు.

- టీడీపీ నాయకులు,కార్యకర్తలలో నూతనఉత్సాహం, టీడీపీ పట్ల ప్రజల్లో పెరిగిన అభిమానం

తిన్నింటి వాసాలు లెక్క పెట్టే నేతలు ఎన్నో ఆరోపణలు చేసి, బాలాజీ ని భ్రష్టు పట్టించే ప్రయత్నాలు చేసినా, ఆనందయ్య మందు పంపిణీ చేయడం, తెలుగుదేశం పార్టీ నిజమైన నేతలలో నూతన ఉత్తేజాన్ని నింపి, పార్టీని మరింత బలోపేతం చేసింది. రాష్ట్ర స్థాయిలో పార్టీ ఏ విధంగా ఉన్నా, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి హోదాలో తండ్రి యడం చినరోశయ్య జ్ఞాపకార్ధం ఆయన పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి, చీరాల ప్రాంతాన్ని కరోనా రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని, పెద్ద ఎత్తున ఆనందయ్య మందు ప్యాకెట్లు తెప్పించి, పంపిణీ చేసి, పదవులు ముఖ్యం కాదు, ప్రజలకు మంచి చేయాలన్న మంచి మనసు ఉంటే చాలని కథలు అందరూ చెప్తారు. కన్నీళ్లు కొందరే తుడుస్తారు..ఆ కోవకు చెంది ప్రజా సంక్షేమం కోరే నాయకుడే... యడం బాలాజీ అని నిరూపించుకున్నారు.

- ఫౌండేషన్ ప్రతినిధుల కృషి నిజంగా ప్రశంసనీయం.

ఫౌండేషన్ ప్రతినిధులు గోపాలం లక్ష్మీ దీపక్, గుర్రం అనిల్ కుమార్, గుంటి సురేష్, గ్రంధి కిరణ్, గట్టు సాయి, యశ్వంత్ తదితరులు పడిన శ్రమ, ప్రతిఒక్కరికి ఆనందయ్య మందు అందించేందుకు చేసినకృషి నిజంగా ప్రశంసనీయం.ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, కొవిడ్ నిబంధనలుపాటిస్తూ, ప్రతిఒక్కరికి ఆనందయ్యమందు అందేలా,ప్రణాళికాబద్ధంగా వ్యవహరించినతీరుఅభినందనీయం. ఏమాత్రం విసుగు చెందకుండా ఆప్యాయంగాసమాధానమిస్తూ, ప్రతి ఒక్కరికి ఆనందయ్య మందు అందించేందుకు,ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడేతీరు మెచ్చుకోదగిన అంశం.

- ప్రజాసంక్షేమం కోరే మంచి మనసుంటే చాలు.. పదవులు ముఖ్యం కాదు...

పార్టీలు పదవులు ముఖ్యం కాదు.. ప్రజా సంక్షేమమే ముఖ్యం, ఒక ప్రక్క ఎన్నో గుప్తదానాలు, పలువురికి చేయూతను వ్యక్తిగతంగా అందించడవే కాకుండా, మరో ప్రక్క యడం చినరోశయ్య ఫౌండేషన్ ద్వారా, చేపట్టే సామాజిక సేవాకార్యక్రమాలతో, తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠను పెంచుతూ,మరోపక్క పార్టీని బలోపేతం చేసేందుకు, అంతేకాకుండా పార్టీలోనే ఉంటూ, గోతులు తవ్వే నాయకులను పట్టించుకోకుండా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ముందుకు సాగుతున్న నిజమైన ప్రజానాయకుడు యడం బాలాజీని మనస్ఫూర్తిగా అభినందిద్దాం...

## మంచి సేవలు అందించిన ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి బదిలి కావడం బాధాకరం:ఏపీఎంఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్





గోనెగండ్ల, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని వీధుల్లో నిర్వహిస్తున్న శరత్ కుమార్ రెడ్డి గోనెగండ్ల ప్రజలు యువత రాజకీయనాయకులు జర్నలిస్టు మిత్రులు అధికారులు వారి సమస్యలు ఎప్పటికప్పుడే పరిష్కరించే న్యాయం చేసి ఎంతో మనసున్న మహారాజు గోనెగండ్ల లో మంచి పేరు తెచ్చుకున్న శరత్ కుమార్ రెడ్డికి బదిలీపై వెళ్లడం పట్ల ఎంతో బాధాకరంగా ఉందని ఏపీఎంఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ ఆవేదన వ్యక్తంచేశారు.ఎస్సై గా గోనెగండ్ల లో ఎంతో మంచి సేవలు అందించారని గోనెగండ్ల ప్రజలు యువత అధికారులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు సెకెండ్ వే కరోనా నేపథ్యంలో విధుల్లో కఠినంగా ఆంక్షలు విధించి ఇతురులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఇచ్చిన సమయంలో ప్రజలు తమ కార్యకలాపాలను చూసుకొని కర్ఫ్యూకి సహకరించాలంటూ కరోనా కష్టకాలంలో వైరస్ వ్యాప్తి చెందకుండా మండల ప్రజలకు మంచి సేవలందించిన వ్యక్తిఅని స్టేషన్ పరిధి ఎలాంటి సమస్య తన దృష్టికి వచ్చిన ఇరువురుకి సర్దిచెప్పి సమస్యను పరిష్కరించే గొప్ప వ్యక్తిత్వం కలవారని అలాంటి వ్యక్తి బదిలీపై వెళ్ళటాన్ని గోనెగండ్ల ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎంతో మంది ఎస్ఐలు వస్తుంటారు పోతూ ఉంటారు ఇలాంటి వ్యక్తిత్వం గల ఎస్ ఐ వస్తారో లేదో ఇలాంటి మంచి అధికారి ఇంకా కొన్ని రోజులు గోనెగండ్ల ప్రజలకు మంచి సేవల అందించేవారని గోనెగండ్ల కి రావడం మా అదృష్టం ఆయన ఎక్కడ ఉన్నా ఎలాంటి అడ్డంకులు కలగకుండా ఆయురారోగ్యాలతో ఉండి, ఉన్నత స్థాయి అధికారులుగా బాధ్యతలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## దేశం గర్వించదగిన వ్యక్తి డా"బాబు జగ్జీవన్ రామ్ : ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ టౌన్ :నందిగామ పట్టణంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు ,ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జగజ్జీవన్ కామ్ చిత్రపటానికి ,గాంధీ సెంట ర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ బాబు జగజ్జీవన్ రామ్ కరువు కోరల్లో చిక్కు కు న్న భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్ల వాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏ ర్పరచిన దార్శనికుడని తెలిపారు ,జగజీవన్ రామ్ వి ద్యావేత్తగా, మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా పేరు ప్ర ఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు. అదే విధంగా రైల్వే మంత్రిగా బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను ఆ ధునీకరించేందుకు ఎంతో కృషి చేశారని ,ఆత్మవిశ్వా సమే ఆయుధంగా కులం పోరల్ని చేధించుకుంటూ అనతికాలంలోనే రాజకీయాల్లో అంచలంచలుగా ఎది గి ఎన్నో గొప్ప పదవులను అలంకరించారన్నారు ,ప్ర స్తుత రాజకీయ నాయకులు , విద్యార్థులు జగజ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సా గాలని ఆకాంక్షించారు. దేశానికి ఎన్నో సేవలు అందిం చిన బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు అం దించాలని నందిగామ నియోజకవర్గం తరఫున ము ఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నుండి కేంద్ర ప్రభు త్వానికి విన్నవించేలా అడుగులు వేస్తున్నామని తెలి పారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు ,దళిత చైతన్య వేదిక సభ్యులు ,కార్యకర్తలు పాల్గొన్నారు




# ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 07, జులై 2021

# 'పెట్టుబడి'పై సామాజిక నియంత్రణ వుంటే సరిపోతుందా?

పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడులు పెట్టే విధానాన్ని ప్రభుత్వమే నియంత్రించడం గనుక జరిగితే ఇక ఆ వ్యవస్థలో ఎటువంటి లోపాలూ లేనట్టేనని కీన్స్ తలిచాడు. అందుచేత ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయాల్సిన అవసరం, అంటే సోషలిజం ఏర్పడాల్సిన అవసరం లేదని అతను అనుకున్నాడు. కీన్స్ జీవించివున్న కాలంలోనే, అప్పటి మార్క్సిస్టు మేధావులు కీన్స్ సూచిస్తున్న పరిష్కారం ఎంతమాత్రమూ సరిపోదని ఆ ప్రతిపాదనలోని లోపాన్ని ఎత్తిచూపారు. పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధి లోపలే, కేవలం పెట్టుబడులను ప్రభుత్వం నియంత్రించినంత మాత్రాన నిరుద్యోగ సమస్య తొలగిపోదని వారు వివరించారు. అప్పటి నుంచి ఇప్పటిదాకా గడిచిన దశాబ్దాల అనుభవాలు ఆ విషయాన్నే మరింత బలంగా ధృవపరుస్తున్నాయి. ఇరవయ్యో శతాబ్దపు బూర్జువా అర్థశాస్త్రవేత్తల్లో కెల్లా అత్యంత లోతైన దృష్టి కలిగినవాడు జాన్ మేనార్డ్ కీన్స్. అందుకే ఒక పక్క బోల్షివిక్ విప్లవం విజయవంతం అయి, మరోవైపు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ 'మహా మాంద్యం'లో కూరుకుపోయివున్న పరిస్థితుల్లో అతను కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థను ఏదో విధంగా సమర్థించడానికి సిద్ధపడలేదు. అతను పెట్టుబడిదారీ విధానాన్ని ఎంతో ఇష్టపడ్డాడు. కాని ఆ సమయంలో పెట్టుబడిదారీ వ్యవస్థలో ఏ లోపమూ లేదనికాని, అంతా సజావుగానే ఉందనికాని వాదించి వుంటే, అది ఆ వ్యవస్థకు ఏ విధంగానూ తోడ్పడి వుండేది కాదు. అందుచేత ఆ వ్యవస్థలోని లోపాలను నిజాయితీగా అంగీకరించి వాటిని ఏవిధంగా సరిచేయాలన్నది ప్రతిపాదించడమే అతడు చేయగలిగిన గొప్ప సేవ. కీన్స్ అదే చేశాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో ముఖ్యమైన లోపం అది ఎప్పుడూ భారీ నిరుద్యోగంతో పెనవేసుకుని వుండడమేనని కీన్స్ గుర్తించాడు. ఆ కారణం వలన ఆ వ్యవస్థను తిరస్కరించి ఆ స్థానంలో ఒక కొత్త వ్యవస్థను ప్రజలు ఏర్పాటు చేసుకునే ప్రమాదం ఉందని అతడు ఆందోళన చెందాడు. పెట్టుబడులను పెట్టే విషయాన్ని కొంతమంది పెట్టుబడిదారులు, ఎవరికి వారు, విడివిడిగా నిర్ణయించుకుంటారు. అందువలన వారు పెట్టే మొత్తం పెట్టుబడి అంతా కలిపితే పూర్తిస్థాయిలో ఉపాధికల్పన జరిగేందుకు సరిపడా ఉండదు (ఎప్పుడో అరుదుగా పెట్టుబడిదారులు అత్యుత్సాహపడే సందర్భాలు వస్తాయి. అప్పుడు మాత్రమే పూర్తిస్థాయి ఉపాధి కల్పన సాధ్యపడుతుంది). పూర్తి స్థాయిలో ఉపాధికల్పన ఉంటే జరిగే ఉత్పత్తినంతటినీ వినియోగించగల డిమాండ్ ఉండదు. మొత్తం జరిగిన ఉత్పత్తిని అంతటినీ వినియోగించ గలిగినంత కొనుగోలు శక్తి మార్కెట్ లో ఉండాలంటే అంతమేరకు పెట్టుబడులు అదనంగా పెడుతూవుండాలి. కాని పెట్టుబడిదారుడు ఎప్పుడూ తన ఉత్పత్తి అమ్ముడుపోవడం పైనే దృష్టి ఉంచుతాడు తప్ప మొత్తం దేశంలోని ఉత్పత్తులన్నీ అమ్ముడుపోవడం ఎలా అన్నది ఆలోచించడు. అందుకే నిరుద్యోగం భారీగా పెరుగుతూవుంటుంది. ఈ కారణం దృష్ట్యా, పెట్టుబడులు పెట్టే నిర్ణయాలను సమాజం తరఫున ప్రభుత్వమే చేయాలని, అందుకనుగుణంగా విత్త, ద్రవ్య విధానాలను రూపొందించాలని కీన్స్ సూచించాడు. తద్వారా, మొత్తం ఉత్పత్తినంతటినీ వినియోగించగలిగేంత ఉపాధికల్పన జరిగేటట్టు ప్రభుత్వమే గ్యారంటీ చేయగలుగుతుందని, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ సాఫీగా, ఒడిదుడుకులు లేకుండా సాగిపోగలదని కీన్స్ భావించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడులు పెట్టే విధానాన్ని ప్రభుత్వమే నియంత్రించడం గనుక జరిగితే ఇక ఆ వ్యవస్థలో ఎటువంటి లోపాలూ లేనట్టేనని కీన్స్ తలిచాడు. అందుచేత ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయాల్సిన అవసరం, అంటే సోషలిజం ఏర్పడాల్సిన అవసరం లేదని అతను అనుకున్నాడు. "ఉత్పత్తి సాధనాల మీద అధికారం ఎవరికి ఉంది అన్నది ముఖ్యం కాదు. సమాజం ఆ అధికారాన్ని చేతుల్లోకి తీసుకోనవసరం లేదు. ఉత్పత్తి అయిన సరుకులన్నిటినీ వినియోగించగలిగే వనరులు సమాజంలో ఉండేలా చూసుకోవడం, ఉత్పత్తిదారులకు తగిన లాభాలు వచ్చేలా చూడడం- ఈ రెండూ ప్రభుత్వం చేయగలిగితే సరిపోతుంది." అని అన్నాడు. కీన్స్ జీవించివున్న కాలంలోనే, అప్పటి మార్క్సిస్టు మేధావులు కీన్స్ సూచిస్తున్న పరిష్కారం ఎంతమాత్రమూ సరిపోదని ఆ ప్రతిపాదనలోని లోపాన్ని ఎత్తిచూపారు. పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధిలోపలే, కేవలం పెట్టుబడులను ప్రభుత్వం నియంత్రించినంత మాత్రాన నిరుద్యోగ సమస్య తొలగిపోదని వారు వివరించారు. అప్పటినుంచి ఇప్పటిదాకా గడిచిన దశాబ్దాల అనుభవాలు ఆ విషయాన్నే మరింత బలంగా ధృవపరుస్తున్నాయి. తగినంత కొనుగోలుశక్తి లేకపోవడం అనే ఒక్క కారణం వల్లనే పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం ఏర్పడుతుందని అనుకోరాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగాలంటే ఎంతోకొంత స్థాయిలో నిరుద్యోగం (దీనినే మార్క్స్ "శ్రామికవర్గపు రిజర్వు సైన్యం" అని అభివర్ణించాడు) ఉండడం అవసరం. నిరుద్యోగం పెట్టుబడిదారీ వ్యవస్థలో తలెత్తే లోపం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యూహంలో ఒక అంతర్భాగం. 1930 దశకంలో వచ్చిన మహామాంద్యం నాటి భారీ నిరుద్యోగం, లేదా మామూలుగానే పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉండే నిరుద్యోగం యొక్క స్థాయిని ప్రభుత్వ జోక్యంతో, కొనుగోలుశక్తిని పెంచే ఉద్దీపన లతో తగ్గించవచ్చు. ఐతే, పోలండ్ కు చెందిన మార్క్సిస్టు ఆర్థికవేత్త మైకేల్ కాలెక్కీ చెప్పినట్టు సాంప్రదాయ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఎప్పుడూ ఉత్పత్తి అయిన సరుకుల కన్నా వాటి వినిమయం (డిమాండ్) తక్కువగానే ఉంటుంది. ఏదోఒక విధంగా ఆ డిమాండ్‌ను ప్రభుత్వ జోక్యం ద్వారా పెంచుతూపోతే అది భారీ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో "శ్రామికవర్గపు రిజర్వుసైన్యం" చేసే పని ఏమిటి? కార్మికులు ఎక్కువ వేతనాలు డిమాండ్ చేయకుండా వారి బేరసారాల శక్తిని అదుపులో ఉంచడం. నిరుద్యోగం గనుక ఒక స్థాయికన్నా బాగా తగ్గిపోతే ఇలా అదుపుచేసే శక్తి ఉండదు. కార్మికుల బేరసారాల శక్తి పెరిగి వారు ఎక్కువ వేతనాలను డిమాండ్ చేస్తారు (శ్రామికుల ఉత్పాదక శక్తి పెరిగిన దానికన్నా కూడా ఎక్కువగా). తద్వారా లాభాల్లో మరింత ఎక్కువ వాటా వారు కోరతారు. కాని పెట్టుబడిదారులు లాభాల్లో తమ వాటా తగ్గించుకోడానికి ఎంతమాత్రమూ అంగీకరించరు. అందుచేత వారు కార్మికుల డిమాండ్‌ను అంగీకరిస్తూనే ఇంకోపక్క సరుకుల రేట్లు పెంచుతారు. అప్పుడు వేతనాలు పెరిగినా, లాభాల్లో కార్మికుల వాటా పెరగదు. సరుకుల రేట్లు పెరిగినందువలన ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. అప్పుడు కార్మికులు మళ్ళీ వేతనాలను పెంచమని కోరతారు. అప్పుడు ద్రవ్యోల్బణం మరింతగా బలపడుతుంది. దానివలన కార్మికులు రానున్న కాలంలో పెరగబోయే ధరలను దృష్టిలో ఉంచుకుని తమ డిమాండ్లను రూపొందిస్తారు. అప్పుడు ద్రవ్యోల్బణం మరింత వేగాన్ని పుంజుకుంటుంది. అందుచేత పెట్టుబడిదారీ వ్యవస్థలో నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఎప్పుడూ సాధ్యం కాదు. ఒక స్థాయికన్నా దిగువకు ఉండేలా నిరుద్యోగాన్ని అదుపు చేయడమూ సాధ్యం కాదు. అలా చేయడానికి ప్రయత్నిస్తే అదుపు చేయలేని రీతిలో ద్రవ్యోల్బణం ఏర్పడి వ్యవస్థ పనిచేయకుండా పోతుంది. ఇదేదో ఊరికే సిద్ధాంతం చెప్పడం కాదు. యుద్ధానంతరం వచ్చిన వృద్ధి ఆగిపోడానికి కారణం ఇదే. రెండో ప్రపంచ యుద్ధానంతర కాలంలో ఎక్కువ పెట్టుబడిదారీ దేశాల్లో కీన్స్ విధానాలనే అమలుచేశారు. అందువలన డిమాండ్ పెరిగి నిరుద్యోగం తగ్గుముఖం పట్టింది. డిమాండ్ బాగా పెరిగింది కనుక పెట్టుబడిదారులు మరింతగా పెట్టుబడులు పెట్టారు. అది ఎక్కువ స్థాయి వృద్ధిరేటుకు దారితీసింది. ఈ కాలాన్ని "పెట్టుబడిదారీ వ్యవస్థ స్వర్ణ యుగం" అని అభివర్ణిస్తారు. అయితే ఎక్కువకాలంపాటు నిరుద్యోగం తక్కువ స్థాయిలో ఉండడం వలన లాభాల్లో కార్మికుల వేతనాల వాటా పెరగాలనే డిమాండ్ ముందుకొచ్చింది. పెట్టుబడిదారులకు, కార్మికులకు నడుమ రాజీ సాధ్యం కాని ఘర్షణ తలెత్తింది. అది పెట్టుబడిదారులు సరుకుల రేట్లను పెంచివేయడానికి, అంతిమంగా అది ద్రవ్యోల్బణానికి దారితీసింది. దాని ఫలితంగా మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థలో రీగన్, థాచర్ ల కాలానికి నిరుద్యోగం హెచ్చు స్థాయికి చేరుకుంది. ఈ విధంగా నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరుకోకుండా, కీన్స్ విధానాన్ని కొనసాగించడానికి కొంత ప్రయత్నం జరిగింది. అందుకోసం "ధరలు, వేతనాల విధానం" అమలు చేశారు. లాభాల్లో కార్మికుల వాటా ఎంత, పెట్టుబడిదారుల వాటా ఎంత అన్నదానిపై ఇరుపక్షాలకు నడుమ ఒక ఒప్పందానికి రావడానికి, తద్వారా అటు వేతనాలు, ఇటు ధరలు విచ్చలవిడిగా పెరగకుండా అదుపు చేయడానికి ఒక ప్రయత్నం జరిగింది. ఐతే పెట్టుబడిదారీ వ్యవస్థలో ఈ "ధరలు-వేతనాలు" విధానం అమలు చేయడం సాధ్యపడదు. ఒకవేళ ప్రతీ పరిశ్రమలోనూ కార్మికులు, యజమానులు ఒప్పందాలు కుదుర్చుకున్నప్పటికీ, కార్మికుల ఉత్పాదకత పెరిగే వేగం ఆయా పరిశ్రమను బట్టి వేరువేరుగా ఉంటుంది. ఉత్పాదకత ఎక్కువగా పెరిగిన పరిశ్రమల్లో కార్మికుల నిజవేతనాల పెరుగుదల రేటు కూడా వేరువేరుగా ఉంటుంది. ఉత్పాదకత పెరగడం కేవలం కార్మికులపైనే ఆధారపడదు. అందువలన ఉత్పాదకత పెరుగుదల తక్కువగా ఉన్న పరిశ్రమల్లో కార్మికులు, వారి దోషం ఏమీ లేనప్పటికీ, వేతనాలలో ఎటువంటి పెరుగుదలా లేని స్థితిని ఎదుర్కుంటారు. కార్మికులలో కొన్ని తరగతులవారికి వేతనాలు వేగంగా పెరుగుతూవుంటే, మరొక తరగతికి ఎటువంటి పెరుగుదలా లేకుండా ఉంటుంది. ఆ విధంగా కార్మికులలో ఒక విభజన ఏర్పడుతుంది. అందుచేత అంతిమంగా ఈ "ధరలు-వేతనాలు" విధానం విఫలం ఔతుంది. ఈ సమస్యకు మార్గాంతరం దేశవ్యాప్తంగా కార్మికుల ప్రతినిధులకు, పెట్టుబడిదారుల ప్రతినిధులకు నడుమ లాభాల్లో వాటా ఎవరికెంత అన్న విషయంపై ఒక ఒప్పందానికి రావడం. అప్పుడు సగటు ఉత్పాదకత రేటు పెరుగుదల ఆధారంగా అన్ని పరిశ్రమల్లోనూ నిజవేతనాలు ఒకే విధంగా పెరుగుతాయి. కాని అప్పుడు ఎక్కువ ఉత్పాదకత ఉన్న పరిశ్రమల్లో యజమానులకు లాభాల వాటా ఎక్కువగా వస్తుంది. తక్కిన పరిశ్రమల్లో వారి వాటా తగ్గుతుంది. అందువలన ఇటువంటి దేశవ్యాప్త ఒప్పందం కూడా పని చేయదు. లాభాల్లో తమ వాటా తక్కువగా వస్తున్న పెట్టుబడిదారులు దానిని అమలు చేయడానికి తిరస్కరిస్తారు. అందుచేత "ధరలు- వేతనాలు" విధానం పెట్టుబడిదారీ వ్యవస్థలో పని చేయదు. దీనినే ఒక సోషలిస్టు ఆర్థిక వ్యవస్థతో పోల్చి చూడండి. అన్ని పరిశ్రమలూ ప్రభుత్వ యాజమాన్యం కిందనే ఉంటాయి, అన్ని పరిశ్రమల లాభాలూ అంతిమంగా ప్రభుత్వ ఖాతాకే చేరుతాయి కనుక ఏ పరిశ్రమలో ఎంత లాభం వచ్చిందన్నది అప్రస్తుతం అయిపోతుంది. ఉత్పాదకత ఏ మేరకు పెరుగుతోందో ఆ మేరకు కార్మికుల నిజ వేతనాలు పెరిగేలా ఒప్పందం కుదరడం సాధ్యం అవుతుంది (వేతనాల్లో కార్మికుల వాటా పెంచుకోవాలనుకుంటే వారి నిజవేతనాలు కార్మిక ఉత్పాదకత రేటు పెరుగుదల కన్నా ఎక్కువగా ఉండవచ్చు కూడా. అదే విధంగా ఒకవేళ లాభాల్లో కార్మికుల వాటా తగ్గించుకోవాలనుకుంటే ఉత్పాదకత రేటు పెరిగినా, కార్మికుల నిజవేతనాల పెరుగుదల తక్కువగా ఉంటుంది). అంటే ఒక సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో "వేతనాలు-ధరలు" విధానాన్ని అమలు జరుపుతూ పూర్తి స్థాయి ఉపాధి కల్పన చేయడం తేలికగా సాధ్యపడుతుంది. సోషలిస్టు దేశాలు ఇప్పుడు చేసినది అదే. అందుచేత 1930 దశకంలో కీన్స్ చెప్పిన పరిష్కారం పెట్టుబడిదారీ విధానంలో ఒక లోపాన్ని మాత్రమే తొలగించగలదు. కాని ఆ పెట్టుబడిదారీ విధానం అమలు జరిపే వ్యూహమే లోపభూయిష్టంగా ఉంది. అది వర్గ వైరుధ్యాలతో కూడుకుని వుంది. కనుక అటువంటి వ్యవస్థను లోపరహితంగా నడవగలమని అనుకోవడం కేవలం ఒక భ్రమ. పెట్టుబడిదారీ విధానంలో తీవ్రంగా ద్రవ్యోల్బణం ఏర్పడినప్పుడు దాని భారాలను ముడి పదార్థాలను సరఫరా చేసే మూడవ ప్రపంచ దేశాలమీదకు తోసేస్తారు. ఆ దేశాలకు బేరసారాలాడే శక్తి ఉండదు. సంపన్న దేశాలకు వారు ముడిపదార్థాలను సరఫరా చేయడమే గాని, వాటి ధరలను నిర్ణయించే శక్తి వారికి ఉండదు. అందుచేత ద్రవ్యోల్బణపు తాకిడిని వారే ఎక్కువగా భరించాల్సిన పరిస్థితి ఉంటుంది. ఆ విధంగా బేరసారాలాడే శక్తి లేని స్థితిలోనే మూడవ ప్రపంచ దేశాలను ఉంచడం సామ్రాజ్యవాదులకు చాలా అవసరం. ఐతే, ఈ మూడవ ప్రపంచ దేశాల వాటా ఇప్పటికే చాలా హీనంగా పడిపోయింది. ఇంకా మరింతగా ఆ దేశాలనుండి పిండుకోవడం దాదాపు అసాధ్యం అయిపోతున్నది. ఇటువంటి స్థితిలో వచ్చే ద్రవ్యోల్బణపు తాకిడిని అధిగమించి సంపన్న దేశాల పెట్టుబడిదారీ వ్యవస్థలు స్థిరంగా ఉండడం కోసం మరింతగా ఆ మూడవ ప్రపంచ దేశాలనే బలి చేయబూనడం అన్యాయమే కాదు, అవాస్తవికం కూడా అవుతుంది.

# ఆర్టీఐ పరిధిలో ఈ-కామర్స్




కొవిడ్ ఉపద్రవంలో వినియోగదారులకు ఈ- కామర్స్ ఎంతగానో ఉపకరించింది. వివిధ వస్తువుల ధరలను పోల్చిచూసుకోవడాన్ని సాధ్యం చేసింది. ఉదాహరణకు ఒక ప్రత్యేక బ్రాండ్ మొబైల్ ఫోన్ కోసం వినియోగదారు రెండు లేదా మూడు ఈ పోర్టల్స్‌లో అన్వేషించి చౌక అయిన, మన్నికైన మొబైల్‌కు ఆర్డర్ ఇవ్వగలుగుతాడు. చెప్పవచ్చిందేమిటంటే ఈ-పోర్టల్స్ అనేవి ఇక శాశ్వత వ్యాపార వేదికలుగా వర్ధిల్లనున్నాయి. అవి ఉండి తీరాలి కూడా. అయితే వాటితో ఉత్పన్నమవుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవలిసి ఉంది.గృహ సంబంధమైన సరుకులను దేశంలోనే ఉత్పత్తి చేయాలని, దిగుమతి అయిన సరుకుల కంటే దేశీయ సరుకులే అధికంగా అమ్ముడుపోవాలని భారత ప్రభుత్వం ప్రగాఢంగా ఆకాంక్షిస్తోంది. అందుకు ఆత్మనిర్భర్ ఆదర్శాన్ని ప్రధాని మోదీ నిర్దేశించారు. ఆదర్శాలు ఊతపదాల స్థాయి నుంచి ఆచరణలోకి రావాలి గదా. ఈ-పోర్టల్స్ తరచు విదేశీ సరుకులకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చి ప్రకటిస్తున్నాయి. విదేశీ వస్తువులతో పాటు దేశీయ ఉత్పత్తులను సైతం ఈ పోర్టల్స్ తప్పనిసరిగా ప్రదర్శించేలా ప్రభుత్వం కొన్ని నిబంధనలను ప్రతిపాదించింది. నిర్దిష్ట సరుకులను ప్రమోట్ చేసే ఫ్లాష్ సేల్స్ (పరిమిత కాలంపాటు రాయితీలపై జరిగే అమ్మకాలు)ను నిషేధించాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది. తరహా విక్రయాలలో ఈ-పోర్టల్స్ తాము ఎంపిక చేసుకున్న ఉత్పత్తిదారులకే ప్రాధాన్యమిస్తాయి. దీనివల్ల ఇతర విక్రయదారులు నష్టపోతున్నారు. కనుక ఈ విక్రయాలను నిషేధించాలన్న ప్రతిపాదన స్వాగతించి తీరాలి. ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనాఉంది. రెండు నెలలలోగా గడువు తీరిపోతున్న సరుకులను, వాటి విషయాన్ని వినియోగదారులకు వెల్లడించకుండానే, విక్రయించడం ఈ-పోర్టల్స్‌కు పరిపాటిగా ఉంది. ఈ దృష్ట్యా గడువు ముగిసిన తేదీని ఈ-పోర్టల్స్ తప్పనిసరిగా ప్రదర్శించేలా నిబంధన విధించాల్సిన అవసరముంది. తత్ఫలితంగా వినియోగదారులు మెరుగైన అవగాహనతో సరుకులను ఎంపిక చేసుకుని కొనుగోలు చేసుకుంటారు. ఈ పోర్టల్స్ వ్యాపారం సక్రమంగా జరిగేందుకు ప్రభుత్వం మరింత ప్రగతి శీలంగా వ్యవహరించాల్సిన అవసరముంది. సమాచార హక్కు చట్టం పరిధిలోకి ఈ-పోర్టల్స్‌ను తీసుకునిరావాలి. ప్రస్తుత ఆర్టీఐ చట్టం ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వరంగ సంస్థలకు మాత్రమే వర్తిస్తోంది. ఇక్కడ కూడా కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ప్రభుత్వరంగ సంస్థల వ్యాపార ప్రయోజనాలు ప్రతికూలంగా ప్రభావితమయ్యే అవకాశాలు ఉంటే ఎటువంటి సమాచారాన్ని వెల్లడించాల్సిన బాధ్యత ఆ సంస్థలకు ఉండదు. ఒక జలవిద్యుదుత్పాదన ప్రాజెక్టుకు సంబంధించిన భూగర్భ పరిశోధనల నివేదికలను సమకూర్చాలని 'జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా' (జిఎస్ఐ)ని అభ్యర్థించాను. ఆ నివేదికలను నాకు అందుబాటులో ఉంచేందుకు జిఎస్ఐ తిరస్కరించింది. ఆ సమాచారాన్ని వెల్లడించడం వల్ల తమ వ్యాపార ప్రయోజనాలకు హాని జరుగుతుందని పేర్కొంది. సదరు నివేదికలను ప్రైవేట్ పౌరులకు అందుబాటులో ఉంచితే జల విద్యుదుత్పాదన కంపెనీలు తమకు కాకుండా ఆర్టీఐ పరిధిలోని ప్రైవేట్ పరిశోధనా సంస్థలకు కాంట్రాక్టులు ఇస్తాయని జిఎస్ఐ తెలిపింది.'ప్రజా సంక్షేమం'తో ముడివడి ఉన్న దృష్ట్యా ఈ-పోర్టల్స్ విషయంలో సదరు నిబంధనను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ-పోర్టల్స్‌ను కూడా ప్రైవేట్ మౌలిక సదుపాయాల నిర్మాణ కంపెనీలతో సమానంగా పరిగణించి తీరాలి. ఉత్తరాఖండ్‌లో జలవిద్యుదుత్పాన ప్రాజెక్టులను నిర్మిస్తున్న ప్రైవేట్ కంపెనీలకు ఆర్టీఐ చట్టం వర్తిస్తోంది. అదే విధంగా ఈ పోర్టల్స్‌ను ఆర్టీఐ చట్టం పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం పూనుకోవాలి. అటువంటి [illegible] వినియోగదారులు విక్రయదారులను సరుకుల బాగోగుల విషయమై నిశితంగా ప్రశ్నించగలుగుతారు. ఉదాహరణకు మీ వద్ద నమోదయి ఉన్న ఆవనూనె విక్రయదారుల జాబితాను సమకూర్చి, మీరు వారికి ఏమేరకు లాభావకాశాలను ప్రతిపాదిస్తుందీ తెలపాలని ఈ పోర్టల్‌ను వినియోగదారులు కోరవచ్చు. అటువంటి సమాచారం అందుబాటులో ఉండడం వల్ల వినియోగదారులు మెరుగైన అవగాహనతో ఏ కంపెనీ ఉత్పత్తి కొనుగోలు చేసుకోవాలో నిర్ణయించుకుంటారు. ఇటువంటి నిబంధన ఈ పోర్టల్స్‌కు నిరుత్సాహం కలిగిస్తుందనడంలో సందేహం లేదు. అయితే భారత్ సువిశాల మార్కెట్ కనుక వారు విధిగా అటువంటి నిబంధనను పాటించి తీరుతారు. ఒక ఈ పోర్టల్ ఖాతాదారుల సంఖ్య గరిష్ఠంగా ఎంత ఉండాలో నిర్ణయించాలని కాంపిటీటీవ్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)ను ప్రభుత్వం ఆదేశించాలి. మన దేశంలో ఈ పోర్టల్స్ ఆధారంగా సరుకుల కొనుగోలు చేస్తున్నవారు పదికోట్ల మంది ఉన్నారనుకోండి. మొత్తం ఈ-ఖాతాదారులలో 33 శాతానికి మించి ఏ ఈ-పోర్టల్ కూడా తన జాబితాలో చేర్చుకోకూడదని సిసిఐ నిర్దేశించాలి. అంత కంటే అధికంగా ఖాతాదారులు ఉన్న ఈ-పోర్టల్‌ను నిర్బంధంగా చిన్నచిన్న స్వతంత్ర ఈ పోర్టల్స్‌గా విడగొట్టితీరాలి. దీనివల్ల దేశీయ ఈ పోర్టల్స్ అభివృద్ధికి అవకాశముంటుంది. మరో విషయం ఏమిటంటే ఈ పోర్టల్స్ మధ్య పోటీ వల్ల వాటి వ్యాపార అక్రమాలు కూడా తగ్గుతాయి. కొన్ని వస్తువులకు మంచి ధర లభించే అవకాశం కూడా ఉంది. కొంత మంది సరఫరాదారులు ఏకకాలంలో తమ సరుకులను వివిధ ఈ పోర్టల్స్ ద్వారా విక్రయించుకోలేక పోవచ్చు. అదే సమయంలో ఈ-పోర్టల్స్ మధ్య పోటీ వల్ల కొత్త విక్రయదారులకు ఈ మార్కెట్ మరింతగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఎంతైనా ఉంది. ఈ కామర్స్ విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనలు సరైనవే అయినప్పటికీ అవి సక్రమంగా అమలయ్యేందుకు ఈ-పోర్టల్స్‌ను ప్రభుత్వం తక్షణమే ఆర్టీఐ చట్టం పరిధి తీసుకురావాల్సిన అవసరముంది. పెద్ద ఈ-పోర్టల్స్‌ను విభజించి సమాన అవవకాశాలు కల్పించడం ద్వారా ఆత్మనిర్భర్ వాటిని ప్రమోట్ చేయాలి.

# అభివృద్ధి పనుల పై వీక్షణం సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అధికారులు





ఒంగోలు జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ వ్యాప్తి ని అరికట్టడమే లక్ష్యం గా, అధికారులు పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై మంగళవారంతాడేపల్లిలోని సి.ఎమ్. క్యాంపు కార్యాలయం నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్ల తో రాష్ట్ర ముఖ్యమంత్రి వీక్షణ సమావేశం నిర్వహించారు.కోవిడ్ మూడవ దశను, సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన ఏర్పాట్ల తో పాటువైద్యులను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారు. కోవిడ్ రెండవదశ లోనూ వైరస్ వ్యాప్తి ని అడ్డుకోవడం లో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారి, కలెక్టర్ వరకు అందించిన సేవలు సాహెూసోపేతవైనవని ముఖ్యమంత్రి ప్రశంసించారు. కోవిడ్ సోకిన వారికి ఆరోగ్యశ్రీ క్రింద, మెరుగైన వైద్యం అందేలా సి.సి. కెమేరాల నిఘా పెంచాలి. ప్రజలు దోపిడి కిగురికాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లకు అధికారాలు ఉన్నాయి. ఈ నెల ఎనిమిదవ తేదీ నుండి ఇరవై మూడుతేదీ వరకు, రైతు చైతన్య యాత్రలు వైభవంగా నిర్వహించాలి. ఈ - క్రాపింగ్ విధానం పై కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారా బహుళ ప్రయోజనాలు రైతులకు కల్పించడం, అన్ని విధాల వేలు జరిగేలా చూడాలి. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రాపింగ్, నూతన విధానం పై సలహా మండలి సమావేశాలు విధిగా నిర్వహించాలి. జగనన్న పచ్చతోరణం కార్యక్రమం ప్రకాశం జిల్లాలో మరింత పురోగతి సాధించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. కోవిడ్ విపత్తు సమయం లో వైరస్ వ్యాప్తి ని కట్టడి చేస్తూ ఉపాధిహామి పథకం కింద పేదోడికి పనులు కల్పించడం అభినందనీయమన్నారు. ఉపాధి హామీ పనులు జిల్లా లో బాగా చేశారని, 85 శాతం పురోగతి సాధించడం పై కలెక్టర్లను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్లు,జిల్లా సంయుక్త కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు ప్రతివారం సచివాలయాలను తనిఖీలు చేస్తుండాలి. ఇంటి స్థలాలు కావాలని దరఖాస్తులు చేసుకున్న 90 రోజులలోనే ఇంటి పట్టాలు కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. నవరత్నాలు- పేదలందరికి ఇళ్ళు కార్యక్రమాల లో భాగంగా గృహనిర్మాణాలను అధికశాతం ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. గిరిజనులకు పంపిణి చేసిన అటవీ భూమిఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. జూలై లో వై.ఎస్.ఆర్. రైతు దినోత్సవం, వై.ఎస్.ఆర్.కాపునేస్తం, జగనన్న విద్యాదీవెన పథకాలకు లబ్ధిదారుల జాబితాను ముందుగానే సచివాలయాలలో ప్రకటించాలి. సమావేశం లో ప్రకాశం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జె.సి.లు జె. వెంకట మురళి, టి.ఎస్.చేతన్, కె.ఎస్. విశ్వనాథన్, కె. క్రిష్ణ వేణి, డి.ఆర్.ఓ. డి. తిప్పే నాయక్, సి.పి.ఓ, డి. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిపిన వేల్పుల రవికుమార్



పెనుగంచిప్రోలు జూలై 06(ప్రజా పాలన)పెనుగంచి ప్రోలు గ్రామంలో రాష్ట్ర వై.యస్.ఆర్.సీపీ సినియర్ నాయకులు పెనుగంచిప్రోలు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, స్వతంత్ర సమర యోధులు, భారత మాజీ ఉప ప్రధాని "డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్" వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

## నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న అబ్బయ్య చౌదరి



ఏలూరు,జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కోటార్ అబ్బయ్య చౌదరి క్షణం తీరిక లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కొరకై నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా అన్ని వసతులు రోడ్లు డ్రైనేజీలు పరిస్థితులను మెరుగుపరచడం గురించి చి నేడు విజయవాడలో, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ కే నయీముల్లా గారిని కలిసి, నియోజక వర్గంలోని వివిధ రోడ్లు డ్రైనేజీలు మెరుగుపరచడానికి పనులు వేగం పెంచడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో చర్చించడం జరిగిందని చెప్పారు.

## ఆలయ భూములు కౌలు వేలం:ఆలయ ఈవో జి. నరసింహామూర్తి



ప్రజాపాలన -పిట్టలవాని పాలెం :గుంటూరు జిల్లా పిట్టలవాని పాలెం మండలం చందోలు గ్రామంలో గల శ్రీ లింగోద్భవస్వామివారి దేవస్థానమునకు చెందిన పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామంలో గల య9-95 సెంట్ల మాగాణి భూమిని కవులు కిచ్చుటకుగాను ముందస్తుగా రొక్కం చెల్లింపు చేయు నిబంధనపై వల్లభరావుపాలెం గ్రామంలో గల శ్రీ ఓంకారేశ్వరస్వామివారి దేవస్థాన ఆవరణలో ది.7-7-2021తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంపాట దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో కవులు వేలం పాట జరుగునని ఆసక్తి కల రైతులు ప్లాట్ కి రూ 5,000చొప్పున చెల్లించి పాటలో పాల్గొనవచ్చుని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జి.నరసింహ మూర్తి ఒక ప్రకటన లో తెలియచేశారు

## వై.సి.పి. నాయకులు ప్రసాద్ మరణం పార్టీకీ తీరని లోటు - వై.సి.పి. కృష్ణాజిల్లా కార్యదర్శి పర్చూరి బోస్



**ఘంటశాల, ప్రజాపాలన:** వుంత్యాలమ్మ ఆలయ ట్రస్టీ, వై.సి.పి. ఘంటశాల గ్రామ పార్టీ నాయకులు వేమూరి ప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటనీ వైయస్సార్ కాంగ్రెస్పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి పరుచూరి సుభాష్చంద్రబోస్ అన్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మరణించినప్పుడు నేను లేకపోవటంతో ఆయన్ను చూడలేకపోయాననీ ఆవేదన చెందారు. ఆయన కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందనీ ఆయన కుమారులు ప్రవీణ్, నవీన్లకు భుజం తట్టి భరోసా ఇచ్చారు. ఆయన మరణం ఆయన కుటుంభానికి, పార్టీకీ, గ్రామానికి తీరని లోటనీ విచారం వ్యక్తం చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు బాపయ్యచౌదరి, వేమూరి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నందిగామజులై6ప్రజాపాలన:మండలపరిధిలోలింగాలపాడు గ్రామంలోభారత మాజీ ఉప ప్రధాని బాబు జ గజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నందిగామ మం డలంలోని లింగాలపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ,పార్టీ రాష్ట్ర నాయ కులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆవిష్క రించి ,పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించా రు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబాబు జ గజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు ,అనంతరం విగ్రహ ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా లింగాలపాడు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన వారిని శాసన సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,విగ్రహ కమిటీ సభ్యులు ,దళిత చైతన్య వే దిక కమిటీ సభ్యులు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త బాబు జగజ్జీవన్ రామ్: మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామజులై4ప్రజాపాలన:సమసమాజ స్థాపన కో సం అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డా క్టర్. బాబూ జగ్జీవన్ రామ్ అని మాజీ శాసన సభ్య రాలు శ్రీమతి తంగిరాల సౌమ్య కొనియాడారు. మం గళవారం నాడు బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతిని పు రస్కరించుకొని నందిగామ గాంధీ సెంటర్ లో ఆయన విగ్రహానికి స్థానిక తెదేపా నేతలతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ దూరదృష్టితో, దీర్ఘకాలిక ప్రణాళికా రచనలతో తిరుగులేని నాయకుడు శ్రీ బాబు జగ్జీవన్ రామ్. స్వతంత్ర భారతావని తొలి దళిత ఉప ప్రధాని. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. భార త పార్లమెంటులో 40ఏళ్ల పాటు వివిధ మంత్రి పద వులు నిర్వహించిన దళిత నాయకుడు. అంటరానిత నం నిర్మూలించడానికి కృషి చేసిన వారిలో ప్రముఖు డని పేర్కొన్నారు. దళితుల సామాజిక రాజకీయ హ క్కుల కొరకు ధైర్యంగా వాధించిన వ్యక్తి. బాబూజి చి న్నతనం నుంచే కులవివక్షను రూపుమాపేందుకు కృ షి చేసారని గుర్తు చేశారు.

## దిశ యాప్ పై సంపూర్ణ అవగాహన సదస్సు నిర్వ హించిన చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్



జగ్గయ్యపేట6జులై(ప్రజాపాలన)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళా సంరక్షణ ధ్యేయంగా ప్రారంభించిన దిశ యాప్ పై జగ్గయ్యపేట పరిధి లోని గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నట్లు చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు ఎందులోనూ తక్కువ కాదని అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు టెక్నాలజీ పరంగా మరింత చైతన్యం అవ్వాలని ఆయన తెలియజేశారు మంగళవారం గండ్రాయి బలుసుపాడు మరి కొన్ని గ్రామాలలో సదస్సులు ఏర్పా టు చేసి మహిళల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ పై పలువురు మహిళా మూర్తులు ప్రశంసల వెల్లువ కురిపించారు. అనంత రం ఎస్సై దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూసుకోవాలని మహిళా పోలీస్ సిబ్బంది ని రంతరం గ్రామాల్లో అందుబాటులో ఉంటారని గ్రామానికి దూరం లో నివసిస్తున్న మహిళలకు వృద్ధులకు బీట్ పోలీసుల ద్వారా భద్రత భరోసా కల్పిస్తారని ఆ యన అన్నారు. అధునాతన టెక్నాలజీతో దిశ యాప్ అందుబాటులోకి వచ్చిన తరుణంలో మహిళల భద్ర తకు పోలీసు వ్యవస్థ మరింత చేరువయ్యే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు దిశ యాప్ పై అవగాహన పొందాలని ఆయన తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామి వారి దేవస్తానం హుండీ లెక్కింపు



జగ్గయ్యపేట6జులై(ప్రజాపాలన) మండల పరిధిలో తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటే శ్వర స్వామి వారి దేవస్తానమునకు సంబంధించిన హుండీలను మంగళవారం ఉదయం 10 గంటలకు పరిటాల శ్రీ శివ సాయి సేవ సమితి సభ్యులు మరి యు ఆలయ సిబ్బందిచే లెక్కించుట జరిగినది. ఈ హుం డీల లెక్కింపు కార్యక్రమము షేర్మొహమ్మద్ పేట గ్రూప్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి సి హెచ్ హరి దుర్గా నాగేశ్వరరావు వారు, ఆలయ సహాయ క మి షనర్ మరియు కార్యనిర్వహణాధికారి వారల ప ర్య వేక్షణలో బీలెక్కింపు జరిగినది. ఈ హుండీల లెక్కిం పులో శ్రీ స్వామి వారి దేవస్తానము యొక్క హుండీల ద్వారా 98 రోజులకు రూ.30,41,854/-లు నగదు16 గ్రాముల బంగారం మరియు 201 గ్రాముల 200 మి ల్లిగ్రాముల వెండి మరియు శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్తానం 2 హుండీల ద్వార రూ.49,351మరి యు నిత్యాన్నదానము హుండీ ద్వార రూ.5,043వెరశిరూ .30,96,248లు ఆదాయం చేకూరిందని ఆలయ స హాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎ న్ ఎస్ చక్రధరరావు తెలిపియున్నారు.



## వైఎస్సార్ గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి:ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని

ప్రజాపాలన -పిట్టలవానిపాలెం : వై.యస్.ఆర్ హౌసింగ్ పథకము క్రింద గృహ నిర్మాణ కార్యక్రమము ప్రవేశపెట్టినందున మండలములోని లే-అవుట్స్ నందు అన్నీ ఏర్పాట్లు పూర్తి కావుటకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు భాగస్వామ్యం కావాలని ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని సూచించారు.మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.గృహ నిర్మాణ కార్యక్రమము ఇంప్లిమెంటేషన్ భాధ్యత మొత్తము ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పర్యవేక్షణ చేయాలని లే-అవుట్ వారీగా లబ్ధిదారుల వివరములు సేకరించి వారియొక్క ఆధర్ కార్డ్, రేషన్ కార్డ్, బాంక్ ఖాతాల వివరములు ముందుగానే సేకరించి గృహ నిర్మాణ సమయానికి అన్ని వివరాలతో సిద్ధంగా ఉంచాలనారు.గృహ నిర్మాణ లబ్దిదారులకు జాబ్ కార్డ్ లేని యెడల సచివాలయము ద్వారా నెల రోజుల లోపు ఇప్పించాలన్నారు.లే-అవుట్ అభివృద్ధి విషయములో సచివాలయ సర్వేయర్ తో కో-ఆర్డినేట్ చేసుకోవాలన్నారు.ప్రభుత్వము వారు ఇచ్చు ఆర్థిక సహాయము 1.80 లక్షలు అని, ముందుగా లబ్దిదారులకు తెలియచేసి వారి పొదుపు మొత్తము కూడా గృహ నిర్మాణమునందు ఖర్చు పెట్టుకొనవచ్చని తెలియ చేయాలన్నారు.గృహ నిర్మాణము కార్యక్రమము వేగవంతముగా జరుపుటకు పది మంది లబ్దిదారులకు ఒక వ్యక్తిని గుర్తించి వారి ద్వారా అన్ని వివరములు అందరు లబ్దిదారులకు తెలియచేయాలన్నారు.నాడు-నేడు క్రింద చేపట్టిన పనులు మొత్తము వెంటనే పూర్తిచేయడంతో పాటు ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల నిర్మాణము, నాదెవ్ గదుల నిర్మాణమునకు సంబందించి ఎస్ఆర్ఆ జిఎస్, పంచాయతీ కార్యదర్శితో చర్చించి పూర్తిచేయుటకు చర్యలు తీసుకొనవలన్నారు.గ్రామ పంచాయతీ ఆస్తులకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కస్టోడియన్ గా ఉండాలన్నారు.గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రములు, వెల్ నెస్ కేంద్రములు వెంటనే పూర్తిచేయించుటకు సమావేశము ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పేర్కొన్నారు.

## పెంపుడు కుక్కలకు ఉచిత రేబీస్ టీకాలు



**ఘంటశాల, ప్రజాపాలన:** ప్రపంచ జనోసిన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో 52 పెంపుడు కుక్కలకు ఉచిత రేబీస్ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డా. అభిలాష్ మంగళవారం తెలిపారు. మండల కేంద్రమైన ఘంటశాల పశువైద్యశాలలో గ్రామసర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా డా. అభిలాష్ మాట్లాడుతూ ఇంట్లో ఉండే పెంపుడు కుక్కలకు ఉచిత రేబీస్ నివారణ టీకాలు వేస్తే ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదనీ, ఒకవేల కుక్క కరిచినప్పటికీ ప్రమాదం ఉండదన్నారు. ఘంటశాలలో 30 కుక్కలకు, లంకపల్లి, కొడాలిలో 5 కుక్కల చొప్పున, శ్రీకాకుళంలో 10 కుక్కలకు మొత్తం మండలంలో 52 కుక్కలకు ఉచిత రేబీస్ టీకాలు వేసినట్లు డా.అభిలాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటశాలపాలెం సచివాలయం పశుసంవర్ధ సహాయకులు ఆర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి- ఏ.పి.యన్.జి.ఓస్ మొవ్వ యూనిట్ అధ్యక్షులు సురేష్బాబు



**ఘంటశాల, ప్రజాపాలన:** కాంట్రాక్టు పారామెడికల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలనీ ఏ.పి.యన్.జి.ఓస్. మొవ్వ యూనిట్ అధ్యక్షులు తుమ్మలచర్ల సురేష్బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రప్రభుత్వం జీ.ఓ నెం 299 ద్వారా రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రమే ఎక్స్గ్రేసియా ప్రకటించటం చాలా బాధకలిగించిందనీ,ఈ జీ.ఓను సవరించి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేంద్రప్రభుత్వం గరీబ్కళ్యాణ్ ద్వారా రూ. 50 లక్షల ఎక్స్లాగనే, అధనంగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చే ఎక్స్గ్రేషియా కరోనాలో సేవలందించి మరణించిన వారందరికీ వర్తింప చేయాలనీ కోరారు. కరోనాతో మరణించిన కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి వచ్చే అంత్యక్రియల డబ్బులు ఇప్పించాలనీ, ప్రభుత్వం కారుణ్య నియామకం ద్వార ఉద్యోగం ఇప్పించాలనీ సురేష్బాబు కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై జిల్లా అధికారుల తో కలెక్టర్ సమీక్షా సమావేశం

ఒంగోలు జూన్ 6 (ప్రజా పాలన) ఉపాధి హామీ పథకం అనుసంధాం తో, చేపడుతున్న అభివృద్ధి పనుల లో మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల పై మంగళవారం ప్రకాశం భవనంలో ని వీక్షణ సమావేశ మందిరం లో జిల్లా అధికారుల తో కలెక్టర్ సమీక్షించారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమం లో భాగంగా జిల్లాలో విరివిగా మొక్కలు నాటించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమీక్షించే అంశాల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. సచివాలయాలు, ఆర్.బి. కె.లు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ లు, బి.ఎమ్.సి.యు.లు భవనాల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి. పునాది స్థాయి లో ఉన్న భవనాలకు సాంకేతిక అడ్డంకులు తొలగించే లా చూడాలి. సచివాలయాల భవన నిర్మాణాల పై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి. ప్రతి సోమవారం మండల స్థాయి అధికారుల తో సమీక్ష నిర్వహించుకోవాలి. నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు కార్యక్రమం లో గృహాల నిర్మాణాలు ప్రారంభమయ్యేలా ప్రోత్సహించాలన్నారు. లేఅవుట్ల లో సమస్యలుంటే తక్షణమే పరిష్కరించాలని,కోర్టు పరిదిలో ని స్థలాల పరిష్కరాని కి చర్యలు తీసుకోవాలన్నారు. గృహాల మ్యాపింగ్, జియోట్యాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. వై.ఎస్.ఆర్. భరోసా పథకం కింద అర్హులైన లబ్దిదారులందరికి సకాలంలో పింఛన్ పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి లో ఎదురయ్యే సమస్యలను వేగంగా పరిష్కరించాలి. పింఛన్ పంపిణి కి అవసరమైన యంత్రాల లో



సాంకేతికపరమైన సమస్యలు రాకుండా చూడాలి. నాడు-నేడు కార్యక్రమాలను పర్యవేక్షించాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశం లో జె.సి.లు జె. వెంకట మురళి, టి.ఎస్. చేతన్, కె.ఎస్. విశ్వనాథన్, కె.క్రిష్ణవేణి, డి.ఆర్.ఓ. డి. తిప్పే నాయక్, వ్యవసాయ శాఖ జె.డి. శ్రీనివాసరావు, పి.ఆర్. ఎస్.ఇ. కొండయ్య, డ్వామా పి.డి. శీనారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంకొల్లు సీఐ, ఇరగ దీసేస్తే... ఒంగోలు రూరల్ సీఐ ఒణికించేశారు

- ఇంకొల్లు .. ఇక్కడ...,ఒంగోలు రూరల్ లో, అంతరరాష్ట్ర దొంగల అరెస్ట్
- ఒంటరి మహిళలే టార్గెట్ గా, చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న దొంగలు
- ఒంగోలు రూరల్ లో, రూ. 30వేలు నగదు, ఆరున్నరసవర్లు బంగారు గొలుసులు(విలువ రూ. 1,80,000/-)స్వాధీనం.
- ఇంకొల్లు లో, 6 సవర్ల బంగారు చైన్ లు(మొత్తం విలువ రూ. 1,35,000/-) స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఒంగోలు రూరల్ సీఐ ఆర్.రాంబాబు, ఇంకొల్లు సీఐ సుబ్బారావులు

ఒంగోలు : జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ ఆదేశాల మేరకు, నాగులుప్పలపాడు మండలం ఇంకొల్లు క్రాస్ రోడ్ వద్ద అంతర్రాష్ట్ర దొంగను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఒంగోలు గ్రామీణ సి.ఐ. ఆర్. రాంబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, ఒంగోలు గ్రామీణ సి.ఐ ఆర్.రాంబాబు వివరాలు వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం గుంటూరు జిల్లా వినుకొండ మండలం,మసీదు మాన్యానికి చెందిన షేక్ అల్లాబక్షు(బకరుద్దీన్) అనే వ్యక్తి, చెడువ్యసనాలకు బానిసయ్యి, పలు మద్యం షాపుల్లో చోరీలకు పాల్పడుతూ,ఒంటరిగా వెళ్లే మహిళలు టార్గెట్ చేసి వారి మెడలో బంగారపుగొలుసులను అపహరించుకువెళ్లి సొమ్ము చేసుకుని, పలు నేరాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. రాబడిన పక్కా సమాచారం మేరకు సీఐ ఆదేశాలు అందుకున్న స్థానిక ఎస్ఐ ఆమవరపు శశికుమార్, మద్దిపాడు ఎస్ఐ వై.నాగరాజు,తమ సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి,సోమవారం ఉదయం నాగులుప్పలపాడు మండలంలోని ఇంకొల్లు క్రాస్రోడ్డు వద్ద, ముద్దాయిని చాకచక్యంగా అరెస్టు చేసి, రిమాండ్ కు పంపినట్లు సీఐ ఆర్. రాంబాబు తెలిపారు. అంతేకాకుండా తన వద్ద నుండి ఆరున్నర సవర్ల గల రెండు బంగారు గొలుసులతో పాటు రూ.30,000/- నగదును స్వాధీన పరుచున్నట్లు,వాటి విలువ మొత్తం రూ.1,80,000/- ఉన్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో ప్రత్యేక చొరవ కనపరిచిన హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు,కానిస్టేబుల్ అనిల్, రాఘవ హోంగార్డ్లు నాగూర్ వలి,రవి కుమార్ రెడ్డిలను, జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించినట్లు, ఒంగోలు డిఎస్పీ ప్రసాద్ తెలిపారని ఒంగోలు గ్రామీణ సి.ఐ.ఆర్.రాంబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ రాంబాబు తోపాటు, ఎస్సై శశికుమార్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు,కానిస్టేబుల్ అనిల్, రాఘవ హోంగార్డ్లు నాగూర్ వలి,రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





- ఇంకొల్లు సర్కిల్ లో......

ఒంటరిగా వెళ్లే మహిళలను టార్గెట్ చేస్తూ మెడలో చైన్లు లాక్కొని, బైకుపై ఉడాయించే,షేక్ నాగూర్ భాష(నాగూర్)(30) అనే చైన్ దొంగను ఇంకొల్లు సర్కిల్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం, ముద్దాయిది బల్లికురవ మండల, కూకట్లపల్లి గ్రామం అయినట్లు , ముద్దాయి 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు తన గ్రామం లోనే చదువుకున్నట్లు, ఆ తరువాత ముద్దాయి తల్లిదండ్రులు బ్రతుకు దెరువుకోసం పిడిగురాల్ల టౌన్కు చేరినట్లు, అక్కడ ముద్దాయి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివి, చదువు మనివేసి అక్కడ తన తల్లి దండ్రులతో పండ్ల వ్యాపారం చేస్తు, చెడు వ్యసనాలకు అలవాటు పడి, పిడుగురాళ్ళ టౌన్ లోనే,నీలంకుమార్ అనునతనితో కలసి దొంగతనాలకు అలవాటు పడి, అక్కడ 3 దొంగతనాలు చేసి జైలుకువెళ్లి సుమారు ఒక సంవత్సరంపాటు జైలులోఉన్నట్లు, ఆ తరువాత జైలు నుండి రిలీజ్ అయ్యి, గుంటూరు టౌన్ లో చైన్ దొంగతనాలకు అలవాటు పడి, గుంటూరుటౌన్ లోనే బైక్ పై చైన్ లను దొంగతనాలు చేసి, అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లినట్లు, ఆ తరువాత జైలు నుండి రిలీజ్ అయ్యి అద్దంకి పరిసర ప్రాంతాలలో , బైక్ పై వెళ్లి ఒంటరిగా ఉన్న మహిళపై నిఘా పెట్టి, వారిని మోసం చేసి వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు దొంగతనము చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బుతో తన అవసరాలు తీర్చు కుంటూ ఉండి, ఈ క్రమములో 2020 ఫిబ్రవరి రెండవ వారంలో మర్రూరు మండలం కోనంకి గ్రామం వెళ్లి అక్కడ రాత్రిపూట ఒక ఇంటిలో ఒంటరిగా ఉన్న ఒక మహిళను బెదిరించి 3 సవర్ల బంగారు చైన్ ను, 60000 /- రూపాయలు డబ్బును తీసుకొని బైక్ పై వెళ్ళినట్లు, ఆ తరువాత 2021 జనవరి నెల మొదటి వారంలో జె.పంగులూరు మండలం కశ్యపురం గ్రామం బయట రోడ్ పై ఒంటరిగా ఉన్న ఒక మహిళను మోసం చేసి, నమ్మకముగా ఆమెను తన బైక్ పై ఎక్కించుకొని పొలంలోకి తీసుకొని వెళ్లి ఆమె మెడ లో ఉన్న 3 సవర్ల బంగారు నాము తాడును లాక్కొని వెళ్ళినట్లు, సదరు బంగారునాము త్రాడును చైన్ లను అమ్ముకోటానికి గుంటూరు వెళ్ళుచుండగా రాబడిన సమాచారం మేరకు ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, కొనిదెన రోడ్ లో మార్టూరు గ్రామం లో ముద్దాయిని అరెస్ట్ చేసి, 6 సవర్ల బంగారు చైన్ లు(మొత్తం విలువ రూ. 1,35,000/-) స్వాధీనం చేసుకున్నారు.

# చీరాలలో ప్రజలందరికి ఆనందయ్య కరోనా నివారణ మందు అందజేయడమే లక్ష్యం

## - కామధేను కాంప్లెక్స్ లో, కృష్ణపట్నం ఆనందయ్య మందు పంపిణీ
## - యడంచినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఆనందయ్య మందు ఉచితంగా పంపిణీ

చీరాల(ఒంగోలు) : చీరాలలో ప్రజలందరికి ఆనందయ్య మందు అందజేయడమే లక్ష్యం యడం.చినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సేవాగుణంలో తండ్రిని మించిన తనయునిలా యడం.బాలాజీ, చీరాల నియోజకవర్గ ప్రజలకు ఆనందయ్య మందు, అందుబాటులోకి తీసుకురావటం ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.యడం చినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చీరాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యడం బాలాజీ సౌజన్యంతో, స్థానిక కామధేను కాంప్లెక్స్లోని వ్యాపారులకు, గుమస్తాలకు, ఆనందయ్య కరోనా నివారణ మందు పంపిణి చేయడం జరిగింది. చీరాలలో ప్రజలందరికి అందజేయడమే లక్ష్యంగా, కృష్ణపట్నం ఆనందయ్య మందు పంపిణీ చేస్తున్నామని, ఫౌండేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.స్వర్గీయ యడం.చినరోశయ్య సేవాతత్పరత, చీరాల నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసని, తండ్రి బాటలో నడుస్తూ, తండ్రి జ్ఞాపకార్థం యడంచినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కరోనామహమ్మారి నివారణకై, చీరాల ప్రజలకు ఆనందయ్య మందును, ఉచితంగా పంపిణీ చేయడం నిజంగాప్రశంసనీయమని, బాలాజీసేవలను, పలువురు అభినందించారు.ఆక్సిజన్ కొరతతో ఇబ్బంది పడుతున్న వారికి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ సైతం అందించేందుకు, ఫౌండేషన్ వారు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు.దశలవారీగా నియోజకవర్గ ప్రజలందరికీ ఈ మందును పంపిణీ చేస్తామని వారు చెప్పారు. అలాగే కరోనాబాధితుల అవసరార్థం, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లనుకూడా సిద్ధంగా ఉంచామని వివరించారు.ఈ కార్యక్రమంలో గుర్రం అనిల్, యక్కల శివమోహన్, శ్రీరాం.శ్రీధర్, అమరా.శివ, అమరా.సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# నేడే కేబినేట్ విస్తరణ..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో పరిపాలనలో అనుభవంగలవారిని తన మంత్రివర్గంలో చేర్చుకోవాలని మోదీ భావిస్తున్నారని తెలుస్తోంది. స్వతంత్ర భారత చరిత్రలో అత్యంత పిన్న వయస్కులుగల మంత్రివర్గంగా రికార్డు సృష్టించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రతి రాష్ట్రాన్నీ, ఆ రాష్ట్రంలోని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని మంత్రివర్గ కూర్పు జరుగుతున్నట్లు చెప్తున్నారు. ఇదిలావుండగా, మంత్రివర్గంలో మార్పులు, చేర్పుల్లో భాగంగా పదవులు దక్కే అవకాశం ఉన్నవారి జాబితాలో జ్యోతిరాదిత్య సింధియా, సర్బానంద సోనోవాల్, నారాయణ్ రాణే, పశుపతి పరస్, అనుప్రియ పటేల్, పంకజ్ చౌదరి, రీటా బహుగుణ జోషీ, రామ్శంకర్ కథేరియా, వరుణ్ గాంధీ, ఆర్సీపీ సింగ్, లల్లన్ సింగ్, రాహుల్ కశ్వన్, సీపీ జోషీ ఉన్నారు. వీరిలో జ్యోతిరాదిత్య సింథియా, రామ్శంకర్ కథేరియా, నారాయణ్ రాణే ఢిల్లీకి పయనమయ్యారు. మిగిలినవారు ఢిల్లీలోనే ఉన్నారు.

# పయ్యావులకు పదవీ గండం

అనంతపురం, జూలై 6, :తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం సంక్షోభంలో ఉంది. క్యాడర్ లో నైరాశ్యం నెలకొని ఉంది. ఈ పరిస్థితుల్లో ధైర్యం నింపాల్సిన సీనియర్ నేతలు సయితం మౌనంగా ఉంటున్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించన నేతలు ఇలా మొహం చాటేస్తే ఎలా అని చంద్రబాబు నిలదీసినట్లు తెలిసింది. ముఖ్యంగా సీనియర్ నేత పయ్యావుల కేశవ్ సైలెన్స్ గా ఉండటంపై చంద్రబాబు మండిపడుతున్నారు.తెలుగుదేశం పార్టీలో పయ్యావుల కేశవ్ సీనియర్. మంచి వాగ్దాటి ఉన్న నేత. తెలుగుదేశం గతంలో విపక్షంలో ఉన్నప్పుడు పార్టీ వాయిస్ ను గట్టిగా విన్పించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా పయ్యావుల కేశవ్ పార్టీ తరుపున గట్టిగా నిలబడ్డారు. కానీ గత రెండేళ్ల నుంచి ఆయన పార్టీకి దూరంగా ఉంటున్నారు. కనీసం ప్రభుత్వం పై విమర్శలు చేసే సాహసం చేయడం లేదు. అమరావతి రాజధానిలో భూములు కొనుగోలు చేశారన్న ఆరోపణలు వచ్చినప్పుడు మాత్రం పయ్యావుల కేశవ్ స్పందించారు. మిగిలిన అంశాలను ఆయన పట్టించుకోవడం లేదు.పయ్యావుల కేశవ్ కు తెలుగుదేశం పార్టీ మంచి విలువ ఇచ్చింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవిని చంద్రబాబు ఇచ్చారు. గట్టిగా వాయిస్ ను విన్పించి అధికార పార్టీని ఇరకాటంలో పెడతారనే చంద్రబాబు పయ్యావుల కేశవ్ కు ఆ పదవి ఇచ్చారు. గంటా శ్రీనివాసరావు లాంటి నేతలు ఆ పదవిని కోరుకున్నా పయ్యావులనే చంద్రబాబు ఎంచుకున్నారు. కానీ రెండేళ్ల నుంచి ఆ పదవిలో ఉండి పయ్యావుల కేశవ్ చేసింది ఏమీ లేదు.దీంతో పీఏసీ ఛైర్మన్ పదవి నుంచి పయ్యావుల కేశవ్ ను తప్పించి మరొకరికి ఇవ్వాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. పయ్యావుల కేశవ్ పార్టీని వీడతారన్న ప్రచారమూ ఇందుకు కారణం కావచ్చు. ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, పీఏసీ ఛైర్మన్ గా సక్రమంగా బాధ్యతలను నిర్వర్తించకపోవడంతో ఆయన స్థానంలో వేరే వారిని నియమించాలని చంద్రబాబు డిసైడ్ అయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కాసులు కురిపిస్తున్న పంటలు

అనంతపురం, జూలై 6, :కరువు కాటకాలకు చిరునామాగా ఉన్న అనంతపురం జిల్లా రెండేళ్లుగా ఉద్యాన సిరులకు నిలయంగా మారింది. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో పండ్ల తోటల రైతులు కష్టాల నుంచి గట్టెక్కి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ఆపిల్, కివీ లాంటి నాలుగైదు పంటలు మినహాయిస్తే అన్నిరకాల పండ్ల తోటలు, పూలు, కూరగాయలు, ఔషధ, సుగంధ పంటలు పండిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తున్నారు. 2.02 లక్షల హెక్టార్ల భారీ విస్తీర్ణంలో పండ్లు, పూలు, కూరగాయల వంటి ఉద్యాన తోటలు జిల్లాలో విస్తరించాయి. ఏటా సరాసరి 50 లక్షల నుంచి 52 లక్షల టన్నుల వరకు ఫలసాయం వస్తుండగా.. తద్వారా ఏటా రూ.10 వేల కోట్లకు పైగా టర్నోవర్ జరుగుతున్నట్టు ఉద్యాన శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. చినీ ద్రాక్ష, దానిమ్మ, బొప్పాయి, సపోటా, వక్క, చింత, రేగు, బెండ, గులాబీ, కనకాంబరం తోటల విస్తీర్ణం పరంగా అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండగా.. అరటి, మామిడి, కర్బూజా, కళింగర , మిరప, టమాటా, వంగ, ఉల్లి, బంతి తదితర తోటల సాగులో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇటీవల జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు అరటి ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కడి పండ్ల ఉత్పత్తులు ఢిల్లీలోని ప్రధాన మార్కెట్ అజాద్పూర్ మండీతో పాటు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, హర్యానా లాంటి ఉత్తరాది రాష్ట్రాలు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లకూ వెళ్తున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి హయాంలో జిల్లాలో ఉద్యాన విప్లవం మొదలైంది.

## పర్యాటక శాఖకు భారీ రాయితీ దిశగా అడుగులు

గుంటూరు, జూలై 6, :కరోనా బారిన పడి పర్యాటకులను, ఆదాయాన్ని కోల్పోయిన పర్యాటకశాఖ రాయితీలతో జనాన్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. దీనికోసం పర్యాటకాభివృద్ధి సంస్థ అధ్వర్యంలోని హౌటళ్లలో భారీ రాయితీలను ప్రకటించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. ఇరదులో సాధారణ పర్యాటకులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు, పర్యాటక శాఖలో పనిచేసే ఉద్యోగులకు కూడా రాయితీలను ప్రతిపాదించింది. ప్రభుత్వ ఆమోదం లభిరచిన వెంటనే అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది.ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పర్యాటక హౌటళ్లలో 40 నుంచి 70 శాతం వరకు ప్రతి రోజూ పర్యాటకులు ఉంటున్నారు. ప్రధానంగా విశాఖ జిల్లా రుషికొరడ, కృష్ణా జిల్లా విజయవాడలోని బెరం పార్క్, పర్యాటక హౌటల్లో 76 శాతం, సూర్యలంక బీచ్, కాకినాడ దగ్గర దిడి, తిరుపతి, మహానంది, అహౌబిలం, శ్రీశైలంలోని హరిత రిసార్ట్సుల్లో 60 నురచి 77 శాతం వరకు ఆక్యుపేషన్ ఉండేది. ఇదే సమయంలో విశాఖ నగరం, త్యాడ, అనంతగిరి, అరకు, విజయవాడలోని భవానీ ద్వీపం, నెల్లూరు జిల్లా మైపాడు, రామాయపట్నం, హార్సిలీహిల్స్, కడప జిల్లాలోని గండి, గండికోటల్లోని హౌటళ్లు కూడా ఏభై శాతానికన్నా ఎక్కువగానే ఆక్యుపెన్సీ ఉన్నట్లు తేలిరది. మరో పధ్నాలుగు ప్రాంతాల్లో 40 నురచి 50 శాతం వరకు పర్యాటకుల తాకిడి ఉంది.

# షుగర్ సమస్యకు తేలికైన వైద్యం!



అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన ఆరోగ్య సమస్యల్లో మధుమేహం ఒకటి. నోటి మాత్రలు, ఇంజెక్షన్లతో పాటు షుగర్‌ను నియంత్రణలో ఉంచే సరికొత్త వైద్య విధానాలు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. వాటి సహాయంతో మధుమేహాన్ని చెప్పుచేతల్లో పెట్టుకునే అవకాశం ఉందంటున్నారు వైద్య నిపుణులు.

**అపోహాలు - నిజాలు**

అపోహ: బరువు పెరిగితే మధుమేహమే!

నిజం: అధిక బరువు కచ్చితంగా అనారోగ్యకరమే! అయితే మధుమేహానికి అధిక బరువుతో పాటు మధుమేహం కలిగిన కుటుంబీకులను కలిగి ఉండడం, అధిక రక్తపోటు, అధిక విశ్రాంతితో కూడిన జీవనశైలి ప్రధాన కారణాలు.

అపోహ: వ్యాయామం రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది

నిజం: మధుమేహం నియంత్రణకు వ్యాయామం తోడ్పడుతుంది. మధుమేహ మందులు వాడుతున్నవాళ్లు వాటితో పాటు ఆహారనియమాలు, వ్యాయామాలతో ఇన్సులిన్ స్థాయిని సరిచూసుకుంటూ ఉండాలి. వ్యాయామం చేయడం మూలంగా చక్కెర స్థాయి తగ్గిపోతుందనుకోవడం సరి కాదు.

అపోహ: షుగర్ టెస్ట్ అవసరం లేదు

నిజం: రక్తంలో చక్కెర స్థాయి పెరిగినా, తగ్గినా తెలిసిపోతూ ఉంటుంది. కాబట్టి పదే పదే షుగర్ టెస్ట్ చేయించుకోవలసిన అవసరం లేదు అనుకుంటే పొరపాటు. తలతిరగడం, అతిమూత్రం, ఒళ్లు చల్లబడడం లాంటి మధుమేహానికి సంబంధించిన లక్షణాల తీవ్రతలో దీర్ఘకాలంలో మార్పులు వస్తాయి. కాబట్టి లక్షణాల ఆధారంగా చక్కెర స్థాయిని అంచనా వేయడం సరికాదు. క్రమం తప్పకుండా షుగర్ టెస్ట్ చేసుకుంటూ, మధుమేహాన్ని పర్యవేక్షించుకుంటూ ఉండాలి.

సాధారణంగా రక్తంలో చక్కెర 180 యూనిట్లకు మించితే అది మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. దీనినే 'రీనల్ థ్రెషోల్డ్' అంటారు. అయితే కొందరికి మధుమేహం లేకపోయినా, రక్తంలో చక్కెర స్థాయి పరిమితి మేరకే ఉన్నా, మూత్రం ద్వారా చక్కెర వృథా అయిపోతూ ఉంటుంది. మూత్రపిండాల్లో ఎంజైమ్ పనితీరు దెబ్బతినడమే ఇందుకు కారణం! ఈ పరిస్థితిని అడ్డుకోవడం కోసం పలు ఇన్హిబిటర్ మాలిక్యూల్స్ తయారయ్యాయి. అలాగే పిత్తాశయం పనితీరును అనుకరించే కృత్రిమ పరికరాలూ అందుబాటులోకి వచ్చాయి.

సెమాగ్లూటైడ్: ఇంజెక్షన్, మాత్రల రూపంలో ఉండే ఈ సరికొత్త మాలిక్యూల్ జిఎల్‌పి - 1 మధుమేహం అదుపులో ఎంతో సమర్థమైనది. ఇంజెక్షన్ అయితే వారానికి ఒకటి చొప్పున, మాత్రలను రోజూ ఒకటి చొప్పున తీసుకోవడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

కృత్రిమ పిత్తాశయం: మరీ ముఖ్యంగా టైప్ 1 డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఉత్తమమైన చికిత్సా విధానం. కృత్రిమ పిత్తాశయాన్ని అనుకరించే ఈ పరికరం ఆరోగ్యవంతమైన పిత్తాశయం ఎలాగైతే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పర్యవేక్షిస్తుందో, అంతే సమర్థంగా పనిచేస్తూ మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుతుంది. ఈ కృత్రిమ పిత్తాశయంలో కంటిన్యుయస్ గ్లూకోజ్ మానిటరింగ్ సిస్టం (సి.జి.ఎమ్), ఇన్సులిన్ ఇన్‌ఫ్యూజన్ పంప్, గ్లూకోమీటర్‌ను పోలిన బ్లడ్ గ్లూకోజ్ డివైజ్‌లు ఉంటాయి. కంప్యూటర్ పర్యవేక్షణతో నడిచే సిజిఎమ్, ఇన్సులిన్ ఇన్‌ఫ్యూజన్ పంప్‌లు ఒకదానితో ఒకటి అనుసంధానంగా పనిచేస్తూ ఉంటాయి. 'క్లోజ్‌డ్ లూప్ కంట్రోల్' అనే పేరున్న ఈ కృత్రిమ పిత్తాశయం కంటిన్యుయస్ గ్లూకోజ్ మానిటర్ సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిలను నిరంతరంగా పర్యవేక్షిస్తూ, అవసరమైన సమయాల్లో ఇన్సులిన్ పంప్ ద్వారా ఇన్సులిన్‌ను ఆటోమేటిక్‌గా విడుదల చేస్తూ ఉంటుంది. ఇందుకోసం అ పరికరంలో ఇన్సులిన్ రిజర్వాయర్ ఏర్పాటై ఉంటుంది.

చక్కెరలో హఠాత్తుగా హెచ్చుతగ్గులు? 'మందులు సక్రమంగానే వాడుతున్నా షుగర్ లెవెల్స్ పెరిగిపోతున్నాయి' అనేది ఎక్కువ మంది మధుమేహుల ప్రధాన అభియోగం. అయితే చక్కెర స్థాయుల్లో హెచ్చుతగ్గులకు కారణం అందుకు వాడే మందులు పనిచేయకపోవడం వల్ల కాదు.

ఆహార నియమాలు: మాత్రలు క్రమం తప్పకుండా తీసుకున్నాం కాదా... ఒక్క స్వీటు తింటే ఏం కాదులే! అనుకోవడం, లేదా రోజు కన్నా ఎక్కువగా భోంచేసి, అదనంగా ఒకటికి రెండు చక్కెర మాత్రలు వేసుకుంటే సరిపోతుంది అనుకోవడం కొందరికి పరిపాటి. కానీ ఇలాంటి పనులతో చక్కెర స్థాయిల్లో హఠాత్తుగా హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటాయి. వైద్యుల సలహా తీసుకోకుండా అవసరానికి మించి చక్కెర మాత్రలు వాడడం సరికాదు. అలాగే ఆహార నియమాల్లో మార్పుల గురించి, వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలి.

వ్యాయామం: క్రమం తప్పక వ్యాయామం చేసే సమయంలో అదుపులో ఉండే చక్కెర స్థాయిలు, బద్ధకించి, వ్యాయామం మానేస్తే హెచ్చుతగ్గులకు లోనవడం సహజం. కాబట్టి కంగారు పడకుండా, వ్యాయామాన్ని కొనసాగించాలి.

మందులు: మధుమేహం మందులను నియమిత వేళల్లో, క్రమంతప్పక వాడుకోవాలి. అయితే కొందరు మతిమరుపుతో మందులు వేసుకోవడం మర్చిపోతూ ఉంటారు. అలాంటప్పుడు కూడా చక్కెర స్థాయుల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటూ ఉంటాయి. ఇలాంటప్పుడు వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలి.

వ్యాధినిర్ధారణ: కొన్ని సందర్భాల్లో మధుమేహ నిర్ధారణలో పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. మోనోజెనిక్ లేదా టైప్ - 1 డయాబెటిస్ టైప్ - 2 డయాబెటిసగా నిర్ధారణ చేసి వైద్యం సూచించే పరిస్థితి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో కూడా మధుమేహం అదుపు తప్పుతుంది.

కాలేయం లేదా మూత్రపిండాల సమస్యలు: మధుమేహానికి కాలేయం, మూత్రపిండాల సమస్యలు తోడైతే చక్కెర స్థాయి అదుపు తప్పుతుంది. ఉండవలసిన మోతాదు కన్నా చక్కెర స్థాయి తగ్గుతుంది. కాబట్టి కాలేయ, మూత్రపిండాల పనితీరును కనిపెట్టే పరీక్షలు చేయించుకుని, సమస్యలు ఉంటే చికిత్సతో సరిదిద్దుకోవాలి.

హార్మోన్ సమస్యలు: హైపో థైరాయిడ్, హైపర్ థైరాయిడ్, ఎడ్రినల్ గ్రంథుల సమస్యలు ఉన్నప్పుడు కూడా షుగర్ లెవల్స్ అదుపు తప్పుతాయి. కాబట్టి ఈ సమస్యలను నిర్ధారించే పరీక్షలు చేయించుకుని చికిత్స కొనసాగించాలి.

మోతాదు: ఇన్సులిన్‌ను సమయంలోగా తీసుకోకపోవడం మూలంగా షుగర్ లెవెల్స్ హఠాత్తుగా పెరిగిపోతూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో మధుమేహ మందుల మోతాదులో కూడా హెచ్చుతగ్గులు జరుగుతూ ఉంటాయి. కాబట్టి చక్కెర స్థాయిని అదుపులో ఉంచే సరైన మధుమేహ మందుల మోతాదు ఎంచుకోవాలి. ఇన్సులిన్‌ను సమయంలోగా తీసుకోకపోవడం మూలంగా షుగర్ లెవెల్స్ హఠాత్తుగా పెరిగిపోతూ ఉంటా యి. కొన్ని సందర్భాల్లో మధుమేహ మందుల మోతాదులో కూడా హెచ్చుతగ్గులు జరుగుతూ ఉంటాయి.

సెమాగ్లూటైడ్ ఇంజెక్షన్

స్థూలకాయం, మందులతో అదుపు చేయలేని మధుమేహంతో బాధపడే వారికి సెమాగ్లూటైడ్ ఇంజెక్షన్లతో ప్రయోజనం ఉంటుంది. వారంలో ఒకసారి తీసుకునే ఈ ఇంజెక్షన్‌తో క్లోమంలో ఉండే బీటా సెల్స్ ప్రేరేపితమై, ఇన్సులిన్ పెరుగుతుంది. అదే సమయంలో ఈ ఇంజెక్షన్... పిత్తాశయంలోని హార్మోన్ గ్లూకాగాన్‌ను నియంత్రించడం ద్వారా ఇన్సులిన్ తయారీని నిలువరిస్తుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

# షుగర్.. బేఫికర్!

## మధుమేహాన్ని ముందుచూపుతో...

మధుమేహులకు కరోనా ముప్పు కచ్చితంగా ఎక్కువే! అయితే ఆ ముప్పు నుంచి తప్పించుకోవడం అసాధ్యమేమీ కాదు! 'మధుమేహాన్ని చెప్పుచేతల్లో పెట్టుకుంటే... కరోనా కన్నుగప్పి మనుగడ సాగించవచ్చు' అంటున్నారు వైద్యులు!

మధుమేహం కారణంగా శరీరంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల వ్యాధినిరోధకశక్తి సన్నగిల్లుతుంది. కాబట్టి వీరికి ఇన్‌ఫెక్షన్లు సోకే అవకాశాలు ఎక్కువ. మధుమేహం అంటే రక్తంలో చక్కెర స్థాయి పెరగడం ఒక్కటే కాదు. దాని ప్రభావం రక్తనాళాలు, నాడులు, ఎముకలు, మూత్రపిండాలు... ఇలా శరీరంలోని ప్రతి అవయం మీదా ఉంటుంది. కాబట్టి ప్రధానంగా వ్యాధినిరోధకశక్తి తగ్గడం మూలంగా ఎలాంటి బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లు అయినా వీరికి తేలికగా సోకుతాయి. వీటిలో కరోనా కూడా ఒకటి. అయితే మధుమేహాన్ని మందులతో అదుపులో ఉంచుకుంటే ఇన్‌ఫెక్షన్ల నుంచి సమర్థంగా తప్పించుకోగలిగినట్టే, కరోనా నుంచీ తప్పించుకునే వీలు ఉంది. కానీ కరోనా సోకిన, సోకి ఆరోగ్య పరిస్థితి దిగజారిన, ప్రాణాంతకంగా మారిన పలు కేసుల్లో మధుమేహులే ఎక్కువగా ఉండడం చూస్తూ ఉన్నాం. దాంతో మధుమేహులకు కరోనా తేలికగా సోకుతుందనీ, ఇలా సోకితే ప్రాణాల మీద ఆశలు వదిలేనుకోవలసిందేననీ బెంబేలుపడుతున్నాం. కానీ ఇలా కరోనాతో ఆరోగ్యం విషమించిన మధుమేహులు అందరూ మరణిస్తారు అనుకుంటే పొరపాటు. మధుమేహులకు కరోనా సోకిందంటే, వాళ్లు చక్కెర స్థాయులను సమతులంగా ఉంచుకోవడం లేదని అర్థం చేసుకోవాలి. అలాగే కరోనాతో వారి ఆరోగ్య పరిస్థితి దిగజారిందంటే, వారికి మధుమేహంతో పాటు ఇతరత్రా తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్నాయనీ గ్రహించాలి. మన దేశంలో కేవలం 16% మంది మధుమేహులు మాత్రమే చక్కెర స్థాయులను మందులతో అదుపులో పెట్టుకుంటున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహుల్లో కొందరు విచక్షణారహితంగా వ్యవహరించడం మూలంగానే వారికి కరోనా తేలికగా సోకుతోంది.

చక్కెర మీద ఓ కన్నేయాలి!

మధుమేహం కోసం మందులు వాడడంతో పాటు, క్రమబద్ధమైన జీవనశైలి, ఆహారశైలిని అలవరుచుకోవాలి. అప్పుడే చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. ఇది రెండు రకాల మధుమేహులకూ (టైప్ 1, టైప్ 2) వర్తిస్తుంది. కొంతమంది చక్కెరకు మందులు వాడుతున్నాం కదా! అని అంతటితో సరిపెట్టుకుంటారు. 'మాత్ర వేసుకున్నాను కదా! నా షుగర్ కంట్రోల్‌లోనే ఉంది' అనే భ్రమలో ఉండిపోతారు. కనీసం గ్లూకోమీటరుతో ఇంట్లో చక్కెర స్థాయిని పరీక్షించుకోరు. దాంతో రక్తంలో చక్కెర స్థాయి చాప కింద నీరులా పెరిగి, ఇన్‌ఫెక్షన్ సోకే వీలూ పెరుగుతుంది. రక్తంలో పెరిగే చక్కెర, అదనపు మాత్ర వేసుకున్న వెంటనే తగ్గిపోదు. తీపి తిన్న గంటలోపే రక్తంలో చక్కెర పెరిగిపోతుంది. అయితే అంతే వేగంగా పెరిగిన చక్కెర మాత్రతో తగ్గదు. మాత్ర జీర్ణమై, రక్తంలో శోషణ చెందడానికి సమయం పడుతుంది. ఆలోగా అంతర్లీనంగా ఆరోగ్యానికి జరగవలసిన నష్టం జరిగిపోతుంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్య క్రమశిక్షణ తప్పొద్దు.

దిద్దుబాటు చర్యలు ఉన్నా...

మధుమేహం కలిగిన పెద్దలతో పోలిస్తే పిల్లలు, యువత జిహ్వాచాపల్యాన్ని ఆపుకోలేరు. చుట్టూ పలు రుచికరమైన పదార్థాలు కనిపిస్తూ ఉన్నప్పుడు వాటికి ఆకర్షితులవడం, తినేయడం సహజం. అయితే ఇలా తిన్నప్పుడు వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకుంటే, పెరిగిన చక్కెర స్థాయులు తగ్గే అవకాశం ఉంటుంది. ఒకపూట ఆహారం బాగా తగ్గించుకోవడం, అదనంగా మరో అరగంట పాటు నడవడం లాంటివి చేయడం ద్వారా చక్కెరను తిరిగి అదుపులోకి తీసుకురావచ్చు. అయితే అలాగని నచ్చినవన్నీ తినేస్తూ వ్యాయామం చేసేస్తాం అనడమూ సరికాదు.

సమయానుసారంగా....

చక్కెర మాత్ర వేసుకోవడం మీదే మధుమేహుల దృష్టంతా! కానీ అంతకన్నా ముఖ్యమైన నియమాలు కొన్ని ఉన్నాయి. మాత్ర వేసుకునే సమయం, ఆహారం తీసుకునే సమయం క్రమం తప్పకుండా చూసుకోవాలి. అన్ని చక్కెర మాత్రలు భోజనానికి ముందు లేదా తర్వాత వేసుకోవలసి ఉంటుంది. ప్రతి చక్కెర మాత్ర 10 నుంచి 12 గంటలపాటు పని చేస్తుంది. ఇన్సులిన్ కూడా ఇదే విధంగా నియమిత వేళలకు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. రాత్రి 8 గంటలకు వేసుకున్న మాత్ర ప్రభావం ఉదయం 8 గంటలకు పోతుంది. ఉదయం పనులన్నీ పూర్తి చేసి, 10 గంటలకు మాత్ర వేసుకోవడం సరికాదు. ఇలా చేస్తే, మునుపటి మాత్ర ప్రభావం ముగిసిపోయి, రక్తంలో తిరిగి చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. కాబట్టి సమయానికి తేలికపాటి ఆహారం లాంటి జావ, సూప్ లాంటివి తీసుకుని అయినా మాత్ర వేసుకోవాలి. ఆ తర్వాత రెండు గంటల విరామంతో ఉదయం అల్పాహారం తీసుకోవచ్చు. అలాగే కనీసం 30 నుంచి 40 నిమిషాల పాటు నచ్చిన వ్యాయామం చేయాలి.

రీడింగ్‌లో తేడాలు ఉంటాయి!

ల్యాబ్‌లో వచ్చిన ఫలితానికి గ్లూకోమీటరులో వచ్చిన ఫలితం 10% నుంచి 15% ఎక్కువగా ఉంటుంది. గ్లూకోమీటరు పరీక్ష కోసం చూపుడువేలు నుంచి రక్తం సేకరిస్తే, ల్యాబ్‌లో జరిపే పరీక్ష కోసం ప్రధాన రక్తనాళం నుంచి రక్తం తీసుకుంటారు. కాబట్టి వీనస్ బ్లడ్‌కూ క్యాపిల్లరీ బ్లడ్‌కూ తేడా ఉంటుంది. కాబట్టే ఈ రెండు పరీక్షా ఫలితాల్లో తేడాలు కనిపిస్తాయి. అయితే గ్లూకోమీటరు కేవలం రక్తంలో చక్కెర స్థాయిని తెలిపే ఓ పరికరం మాత్రమే! అది వ్యాధి నిర్ధారణ పరికరం కాదనే విషయం గమనించాలి. కాబట్టి దానిలో కనిపించే ఫలితాన్ని బట్టి వైద్యులను సంప్రతించకుండా మాత్రల మోతాదును పెంచడం సరికాదు.

చక్కెర సమతులం కోసం...

మధుమేహులు ఏ చిన్న నలతనూ నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదు. అన్నిటికన్నా ముఖ్యంగా ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా మొదట గ్లూకోమీటరుతో చక్కెరను పరీక్షించుకోవాలి. ఆ స్థాయి తగ్గినా, పెరిగినా వెంటనే దాన్ని సమం చేసే చర్యలు తీసుకోవాలి. తగ్గితే తీపి తినడం, పెరిగితే వైద్యులను సంప్రతించడం, తదుపరి తీసుకునే భోజనంలో నియంత్రణ పాటించడం లాంటి చర్యలు చేపట్టాలి.

ఈ లక్షణాలు నిర్లక్ష్యం చేయకూడదు!

మధుమేహం అదుపులోనే ఉన్నా ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే అప్రమత్తం కావాలి. జలుబు, దగ్గు, జ్వరాలను నిర్లక్ష్యం చేయకూడదు. సొంత వైద్యం చేసుకోకుండా వైద్యులను ఆశ్రయించాలి. సామాజిక దూరం పాటించడం, మాస్క్ ధరించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం లాంటి కరోనా రక్షణ చర్యలు పాటించడంతో పాటు కంటి నిండా నిద్ర పోవాలి. క్రమం తప్పక చక్కెర మాత్రలు వేసుకోవాలి.

చక్కెర పరీక్షిస్తున్నారా?

మన దేశంలో మొత్తం మధుమేహుల్లో 60 నుంచి 70 శాతం మంది చక్కెర నియంత్రణ తప్పి ఉన్నారు. అయితే వీరికి కరోనా సోకినప్పుడు మొదట చక్కెర స్థాయి అదుపయ్యేలా మందుల మోతాదు పెంచడమే వైద్యులు ప్రస్తుతం అనుసరిస్తున్న ప్ర?థమ చికిత్స. ఆ తర్వాత మిగతా కరోనా బాధితులకు అందించే వైద్యమే వీరికీ అందించడం జరుగుతోంది. అయితే ఈ స్థితి తలెత్తకుండా ఉండాలంటే క్రమంతప్పక గ్లూకోమీటరుతో చక్కెరను పరీక్షించుకుంటూ ఉండాలి. ఇందుకోసం ఉదయం అల్పాహారానికి ముందు, అల్పాహారం తర్వాత రెండు గంటలకు ఒకసారి, రాత్రి భోజనానంతరం... ఇలా వారానికి రెండుసార్లు చొప్పున, రోజుకు మూడుసార్లు చక్కెరను పరీక్షించుకుంటూ ఉండాలి. ఈ రీడింగ్‌లను రాసి పెట్టుకోవాలి. ఒకవేళ కరోనా కారణంగా వైద్యులను కలిసినప్పుడు, వారికి ముందే రాసి పెట్టుకున్న చక్కెర రీడింగ్‌లను చూపిస్తే చికిత్స సులువవుతుంది.



రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా, మధుమేహ నిర్ధారణకు తక్కువగా ఉన్న స్థితిని ప్రి డయాబెటిక్‌గా భావించాలి. ఈ స్థితిని నిర్లక్ష్యం చేస్తే, భవిష్యత్తులో టైప్2 డయాబెటిస్‌కు దారి తీయవచ్చు. ఇలా జరగకుండా ఉండాలంటే ఆహారంలో తగిన మార్పులు చేసుకోవాలి. ఇందుకోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచిస్తున్న మార్గదర్శకాలు ఇవే!

ఆహారం బరువును బట్టి: అధిక బరువు ఉన్నవాళ్లు తక్కువ కేలరీలు పొందే వీలున్న ఆహారం తీసుకోవాలి. శరీరం శక్తిని ఖర్చు చేసే తీరు ఆధారంగా, ఇతరత్రా ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని మాక్రోన్యూట్రియంట్లు సరిపడా అందే ఆహారాన్ని ఎంచుకోవాలి. ఆహారం ఇలా: పీచు, విటమిన్లు, ఖనిజలవణాలతో పాటు, చక్కెర, సోడియం, కొవ్వులు తక్కువగా ఉండే పిండిపదార్థాలతో కూడిన ఆహారం ఎంచుకోవాలి. పిండిపదార్థాలు తగ్గించడం మూలంగా గ్లైసెమిక్ ఇండెక్స్ అదుపులో ఉంటుంది. పిండిపదార్థాలు, కేలరీల పరిమాణం పెరిగిపోకుండా చక్కెరతో కూడిన పదార్థాలు అరుదుగా తీసుకోవాలి.

చేపలు, మాంసం: చేపలు, లేత మాంసం, పప్పులు, బీన్స్, నట్స్ ఎక్కువగా, రెడ్ మీట్ తక్కువగా తీసుకోవాలి. రోజు మొత్తంలో పాల పదార్థాలు రెండు సార్లకు మించి తీసుకోకూడదు. ప్రి డయాబెటిక్స్ వృక్షాధార మాంసకృత్తులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా శరీర బరువు పెరగకుండా నియంత్రించుకోవచ్చు.

కొవ్వులు: శరీరానికి అందే మొత్తం కేలరీల్లో కొవ్వులు 30శాతం, శాచురేటెడ్ ఫ్యాట్ 10శాతం ఉండేలా జాగ్రత్తపడాలి. ఇందుకోసం ఆరోగ్యకరమైన నూనెలను పరిమితంగా వాడుకోవాలి. నూనెలో ముంచి వేయించే పద్ధతులకు బదులు గ్రిల్, బేక్ లాంటి వంట ప్రత్యామ్నాయాలు ఎంచుకోవాలి.

స్నాక్స్: అనారోగ్యకరమైన స్నాక్స్‌కు బదులుగా గుప్పెడు బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తాలు ఎంచుకోవాలి.

పీచు ఎక్కువ: ఆహారంలో ఎక్కువ పీచు, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం ప్రతి వెయ్యి కిలో కేలరీల్లో కనీసం 20 గ్రాముల పీచు ఉండేలా పదార్థాలను (పప్పుధాన్యాలు, బీన్స్, పళ్లు) ఎంచుకోవాలి.

ఉప్పు: ఉప్పు రోజుకు 2,300 మిల్లీగ్రాములు (ఒక టీస్పూను) మించకూడదు.

చక్కెర: తీపి పానీయాలకు బదులుగా నిమ్మరసం, మజ్జిగ, జల్‌జీరా, తాజా నీళ్లు తాగాలి.

# ఆ సినిమా నాకు అన్నిటికన్నా స్పెషల్!



సినిమా ఫ్లాప్ కావడం అంటే ఏంటీ? ఒక ఐడియా చాలా మందికి నచ్చకపోడం. హిట్ కొట్టడం అంటే.. ఎక్కువ మందికి నచ్చడం. దట్సాల్. మిగతా దంతా సేమ్ టూ సేమ్. ఒక హిట్ సినిమాను ఎలా తెరకెక్కిస్తారో.. ఫ్లాప్ సినిమా సైతం అదే విధంగా రూపొందుతుంది. అవి రిలీజ్ అయిన తర్వాతగానీ.. ఎంత మందికి నచ్చిందనే విషయం ఆధారంగా.. హిట్టు ఫ్లాపు అని డిసైడ్ చేస్తారు. కానీ.. ఆ సినిమాను తీసిన దర్శకుడికి మాత్రం ప్రతిసినిమా ఒక్కటే.ఆ విధంగా చూసుకున్నప్పుడు తనకు ఆరెంజ్ సినిమా ఎంతో స్పెషల్ అంటున్నాడు బొమ్మరిల్లు భాస్కర్. 'బొమ్మరిల్లు' సినిమాతో ఇండస్ట్రీ చూపు తనవైపు తిప్పుకున్నాడు భాస్కర్. ఆ తర్వాత పరుగు కూడా పర్వాలేదనిపించింది. ఆ తర్వాత రామ్ చరణ్ తో తెరకెక్కించిన చిత్రం ఆరెంజ్. జీవితంలోని వాస్తవాలను ముసుగు తీసి మరీ చూపించిన ఈ సినిమా చాలా మందికి నచ్చలేదు. ఎందుకంటే.. అబద్ధమే హాయిగా ఉంటుంది కదా! అందుకే.. వాస్తవం చూపించిన ఈ సినిమా కమర్షియల్ గా హిట్ జాబితాలో చేరలేదు. కానీ.. నిజాలను అంగీకరించే వర్గానికి మాత్రం ఈ సినిమా ఎంతగానో నచ్చింది.ఇదే విషయాన్ని లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు దర్శకుడు భాస్కర్. అంతేకాదు.. తనను ఆరెంజ్ వంటి సినిమా తీయాలని కూడా కోరుతారట. వాళ్లు కోరడమే కాదు.. తనకు కూడా ఆరెంజ్ సినిమా ఎంతో స్పెషల్ అని చెప్పాడు బొమ్మరిల్లు భాస్కర్. తన కెరియర్లోనే అత్యంత కష్టపడి ఎంతో ఇష్టపడి తీసిన సినిమా కూడా ఇదేనని చెప్పారు.రాత్రి పగలు తేడా లేకుండా స్క్రిప్టు కోసం శ్రమించినట్టు చెప్పాడు. అయితే.. స్క్రీన్ ప్లే దారితప్పడం వల్ల తేడా వచ్చిందని అన్నాడు. అయినప్పటికీ.. ఆ చిత్రానికి తన మనసులో ప్రత్యేక స్థానం ఉందని చెప్పాడు దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్. కాగా.. చాలా గ్యాప్ తర్వాత అక్కినేని అఖిల్ తో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమా తెరకెక్కించాడు. త్వరలోనే ఈ చిత్రం రిలీజ్ కానుంది. మరి అతని కెరీర్ కు ఎంతో కీలకమైన ఈ సినిమా ఎలాంటి ఫలితం సాధిస్తుందో చూడాలి.




## "పుష్ప" షూట్ పై లేటెస్ట్ అప్డేట్ ఇదే.!

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ని ఐకాన్ స్టార్ గా అప్ గ్రేడ్ చేస్తున్న లేటెస్ట్ అండ్ భారీ పాన్ ఇండియన్ చిత్రం "పుష్ప". దర్శకుడు సుకుమార్ అల్లు అర్జున్ తో తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియన్ సినిమాపై ఎనలేని అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం లాక్ డౌన్ 2.0 వల్ల షూట్ కొన్నాళ్ళు నిలిపివేశారు.మరి లేటెస్ట్ అప్డేట్ ఈ చిత్రం షూట్ పై వచ్చింది. ఈరోజు నుంచే ఈ చిత్రం షూట్ హైదరాబాద్ లో మొదలయ్యిందట. బన్నీ కూడా పాల్గొన్న ఈ షూట్ నేటి నుంచి మొత్తం 45 రోజులు పాటు నిర్విరామంగా జరుపుకోనుందట. దీనితో పుష్ప పార్ట్ 1 అంతా కంప్లీట్ అయ్యి పోయినట్టే అట.మరి ఈ సినిమా అనంతరం సరికొత్త మేకోవర్ తో బన్నీ "ఐకాన్" ను స్టార్ట్ చేసేయ నున్నాడు. ఇక పుష్ప చిత్రంలో బన్నీ సరసన రష్మికా మందన్నా హీరోయిన్ గా నటిస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు.

## మాయావినే కాదు మహేష్ ని మాయ చేసి బుట్టలో వేశాడు!



ఒకే హీరోతో.. ఒకే దర్శకుడితో బ్యాక్ టు బ్యాక్ పని చేసే అవకాశం రావడం ఏ సంగీత దర్శకుడికి అయనా అదృష్టమే. పని పరంగా బోలెడంత ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. అండర్ స్టాండింగ్ పరంగా సమస్యలుండవు. అలాంటి చోట ప్రశాంత వాతావరణంలో క్రియేటివిటీ పరంగా నిరూపించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. డిఫరెన్సెస్ కి ఆస్కారం తక్కువగా ఉంటుంది. ఇప్పుడు టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్.థమన్ అలాంటి ఫ్లెక్సిబిలిటీని ఎంజాయ్ చేస్తున్నాడు. బ్యాక్ టు బ్యాక్ మహేష్.. త్రివిక్రమ్ లాంటి టాప్ క్లాస్ తో పని చేస్తున్నాడు.సూపర్ స్టార్ మహేష్ నటిస్తున్న సర్కార్ వారి పాటక థమన్ బాణీలు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇంతలోనే మహేష్ తదుపరి చిత్రానికి కూడా అతడే సంగీత దర్శకుడిగా లాకయ్యారు. ఆసక్తికరంగా అల వైకుంఠపురములో చిత్రంతో ఇండస్ట్రీ హిట్టిచ్చిన త్రివిక్రమ్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. అల పాటల్ని చార్ట్ బస్టర్లుగా నిలిపిన థమన్ వెంటనే త్రివిక్రమ్ కి కమిటైపోయారు.ృమహేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్ అనూహ్యంగా తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఎప్పటి నుంచో కలిసి మూడవ సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నా కానీ ఇన్నాళ్లు కుదరలేదు. చివరిగా ఎన్టీఆర్ తో త్రివిక్రమ్ ప్రాజెక్ట్ రద్దు అవ్వడంతో మాటల మాంత్రికుడు మహేష్ ని అనుకోకుండానే లాక్ చేసారు. ఆ తర్వాత వ్యవహారమంతా తెలిసినదే. ప్రతిదీ చకచకా జరిగిపోయింది. ఈ చిత్రాన్ని హారికా హాసిని క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ముందుకొచ్చింది. తాజాగా సినిమాకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా ఎంపికైన థమన్ రెట్టించిన ఉత్సాహంతో ఉన్నట్లు తెలుస్తోంది.ాటింగ్ ఇంకా ప్రారంభం కాకముందే థమన్ బాణీలు రెడీ చేసేస్తున్నారు. ఇందులో మొత్తం ఐదు పాటలున్నట్లు థమన్ రివీల్ చేసారు. అలాగే సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఇప్పటికే అందులో మూడు పాటలు రికార్డింగ్ పూర్తయిందని చెప్పి షాకిచ్చారు. అన్ని ట్యూన్లు ఒకే అయిపోయాయని.. షూటింగ్ కి వెళ్లడమే తరువాయి అని థమన్ చెప్పుకొచ్చారు. మొత్తానికి థమన్ సినిమా ప్రారంభానికి ముందే పాటలు రెడీ చేసి అభిమానుల్లో జోష్ ని పెంచారు. థమన్ గతంలో దూకుడు.. బిజినెస్ మెన్ చిత్రాలకు సంగీతం అందించిన సంగతి తెలిసిందే. ఆ రెండు చిత్రాలు మ్యూజికల్ గా మంచి హిట్ అయ్యాయి.ుహేష్ నటించిన ప్రస్తుతం మహేష్ పరశురాం దర్శకత్వంలో %--%సర్కారు వారి పాట%--% లో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసి రిలీజ్ చేయడానికి సమయం పడుతుంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేస్తారని తెలుస్తోంది. మరి మహేష్ కోసం మాటల మాంత్రికుడు ఎలాంటి స్క్రిప్ట్ సిద్ధం చేసారన్నది చూడాలి. త్రివిక్రమ్ %--%అలవైకుంఠపురములో%--%తో భారీ సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే.

## వర్మలోని మానవీయ కోణం తెలుసా?



ఎప్పుడూ తిట్టిపోయడమేనా? అప్పుడప్పుడూ అప్యాయత అనురాగాన్ని కూడా రాంగోపాల్ వర్మ పంచుతుంటాడు. తనలోనా మానవీయతను బయటపెట్టుతుంటాడు. వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ ఏం చేసినా అది వివాదాస్పదంగా మారుతుంటుంది. మరీ ముఖ్యంగా వర్మ ట్వీట్ చేశారంటే అది వివాదాల మయంగా మారుతూనే ఉంటుంది. అదో పెద్ద రచ్చకు దారితీస్తుంది. ృఎప్పుడు సినీ రాజకీయ ప్రముఖులను టార్గెట్ చేసే రాంగోపాల్ వర్మ ఈసారి ఓ మానవీయ అంశంపై మనసుకు హత్తుకునేలా ఓ ట్వీట్ చేశాడు. అదిప్పుడు వైరల్ గా మారింది. వర్మలో కూడా ఈ యాంగిల్ ఉందా? అని అసూయ పడేలా ఆ ట్వీట్ ఉండడం విశేషం. తాజాగా రాంగోపాల్ వర్మ అక్కచెల్లెళ్లపై స్పందించిన తీరు ప్రతి ఒక్కరిని కదిలించేలా ఉంది. వర్మ కూడా ఇలా స్పందిస్తాడా? అని అందరూ ఆశ్చర్యపోతున్న పరిస్థితి ఉంది. కరుడుగట్టిన వర్మనేనా? ఇలా చేసిందని అని అందరూ అనుకుంటున్నారు.మధ్యప్రదేశ్ లో ఇద్దరు గిరిజన అక్కాచెల్లెళ్లను కుటుంబ సభ్యులే అత్యంత పాశవికంగా చంపడం యావత్ దేవాన్ని షాక్ కు గురిచేసింది. మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లా పిపల్య గ్రామానికి చెందిన గిరిజన అక్కాచెల్లెళ్లు తమ మేనమామ కూమారులతో ప్రేమలో ఉన్నారని కుటుంబ సభ్యులే జుట్టు పట్టుకొని ఈడ్చుకొని కొట్టి చంపిన వైనం వీడియో సోసల్ మీడియాలో వైరల్ అయ్యింది.ఈ ఘటనపై రాంగోపాల్ వర్మ ఎమోషనల్ అయ్యారు. తన ఆవేదనను ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. ఈ దారుణాన్ని తాను నమ్మలేకపోతున్నట్టుగా చెప్పుకొచ్చారు. దాడికి పాల్పడిన వాళ్లందరికీ తగిన శిక్ష వేయకపోతే తనకు ఈ దేశంపై నమ్మకం పోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.వర్మ సైతం ఇలా సామాజిక స్పృహను తెచ్చుకొని ఒక సున్నిత అంశంపై స్పందించిన తీరుకు నిజంగా నెటిజన్లు ఆశ్చర్యపోతున్న పరిస్థితి నెలకొంది.

# నా తొలి పారితోషికం మూడు వందలే!



తెలుగులో కొంతకాలం క్రితం కథనాయికగా మెరిసినవారిలో 'కామ్నా జెఠ్మలాని' ఒకరు. ముద్దుగా .. బొద్దుగా మురిపించిన ఈ అమ్మాయి 'ప్రేమికులు' సినిమా ద్వారా తెలుగు తెరకి పరిచయమైంది. తెరపై తెల్లగులాబీలా విరిసిన ఈ అమ్మాయిని చూడగానే కుర్రళ్ల కళ్లన్నీ కలలతో నిండిపోయాయి .. గుండెలన్నీ ఊహలతో పండిపోయాయి. అలా తొలి సినిమాతోనే ఈ సుందరి పడుచు హృదయాలను పొలోమంటూ దోచేసుకుంటూ వెళ్లింది. అలాంటి కామ్నా తాజాగా 'ఆలీతో సరదాగా' కార్యక్రమంలో మాట్లాడుతూ తన గురించిన అనేక విషయాలను ఆవిష్కరించింది."నేను పుట్టి పెరిగింది ముంబైలో .. సినిమాల్లోకి రావడానికి ముందు నేను మోడలింగ్ చేసే దానిని. అలా నేను అందుకున్న తొలి పారితోషకం 300. మోడలింగ్ లో నాకంటూ ఒక గుర్తింపు రావడానికి నేను చాలా కష్టపడవలసి వచ్చింది. అలా కొన్ని యాడ్స్ లో నన్ను చూసిన దర్శకురాలు జయ.బి గారు 'ప్రేమికులు' సినిమా కోసం నన్ను అడిగారు. అప్పుడు నేను ఇంటర్ చదువుతున్నాను. హైదరాబాద్ వచ్చి షూటింగు చేయాలంటే కొత్తగా అనిపించింది. కానీ ఆ సమయంలో మా మదర్ నన్ను ఎంతో ప్రోత్సహించింది. అలా నేను 'ప్రేమికులు' చేశాను.ఆ తరువాత నాకు 'రణం' సినిమాలో అవకాశం వచ్చింది. ఈ సినిమా నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. కొంతకాలం క్రితం నాకు వివాహమైంది .. ఆయన బిజినెస్ మేన్ .. మాకు ఇద్దరు పిల్లలు. కెరియర్ పరంగా ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే తెలుగు .. తమిళ .. కన్నడ సినిమాలు చేశాను. ఇండస్ట్రీ లో తెలిసినవారు ఎవరూ లేకుండా వచ్చాను .. ఎంతో కష్టపడ్డాను .. ఈ మాత్రం గుర్తింపు తెచ్చుకున్నాను .. ఇది చాలు అనిపిస్తూ ఉంటుంది.'కత్తి కాంతారావు' సినిమా షూటింగు సమయంలో అనుకుంటాను .. రఘుబాబు నన్ను బాగా ఆటపట్టించాడు. అప్పటికే నేను బాగా అలసిపోయాను. తరువాత చేయవలసిన సీన్ గురించి ఆలోచిస్తూ కూర్చున్నాను. రఘుబాబు నా వెనుకే కూర్చుని తుమ్మడం నాకు చిరాకు తెప్పించింది. ప్రతిసారీ ఆయన 'సారీ' చెప్పడం .. మళ్లీ తుమ్మడం చేసేవారు. దాంతో నాకు చాలా కోపం వచ్చేసింది. తాను తుమ్మలేదనీ .. అలా సౌండ్ చేసింది ఇదే అంటూ ఆయన ఒక 'స్ప్రే' బాటిల్ చూపించారు. అప్పటివరకూ అందరూ ఎందుకు నవ్వుతున్నారో అప్పుడు నాకు అర్థమైంది" అంటూ చెప్పుకొచ్చింది.

# నేనేం మాస్టర్ ను కాదు.. ఇప్పటికి విద్యార్థినే



ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అనే సూత్రం పాటించిన వారే జీవితంలో పైకి వస్తారని పెద్దలు అంటూ ఉంటారు. యూనివర్శిల్ స్టార్ గా గుర్తింపు దక్కించుకున్న కమల్ హాసన్ ఇప్పటికి ఒక సింపుల్ నటుడిగానే తనకు తాను అనుకుంటూ ఉంటాడు. ఆయన సినీ కెరీర్ లో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించాడు. అలాంటి యూనివర్శిల్ స్టార్ ఇప్పటికి కూడా ప్రయోగాత్మక సినిమాలు చేస్తూనే ఉన్నాడు. దశావతారం విడుదల అయ్యి 13 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఆ సినిమా కు సంబంధించిన విషయాలను సోషల్ మీడియా ద్వారా కమల్ హాసన్ షేర్ చేసుకున్నాడు. ఆ సమయంలోనే దర్శకుడు అల్ఫోన్స్ పుత్రేన్ స్పందిస్తూ దయచేసి అద్భుత చిత్రం అయిన మైకేల్ మదన కామరాజు గురించిన విషయాలు తెలియజేయాలని.. అప్పటి మేకింగ్ విషయాలను చెప్పడం వల్ల ఇప్పటి యువ దర్శకులకు చాలా పాఠం నేర్చుకున్న వారు అవుతామని అన్నాడు.దర్శకుడి విజ్ఞప్తి మేరకు మైకేల్ మదన కామరాజు సినిమాకు సంబంధించిన పలు ఇంట్రెస్టింగ్ విషయాలను మేకింగ్ ట్రిక్స్ ను ఇంకా పలు విషయాలను సోషల్ మీడియా ద్వారా ఆయన షేర్ చేసుకున్నాడు. ఆపై సినిమాల మేకింగ్ గురించి చెప్పడానికి నేనేం మాస్టర్ ను కాదు. ఒక వేళ నన్ను అలా పిలిచినా ఒప్పుకోను. మాస్టర్ అంటే చాలా త్యాగం అవసరం. అలాంటి వారికే ఆ గౌరవం దక్కుతుంది. మాస్టర్ గా నేను మారాను అని నేను ఎప్పటికి అనుకోను. నేను ఇప్పటికి ఎప్పటికి నేర్చుకుంటూనే విద్యార్థిగా ఉంటాను. నా గురువులు బాల చందర్ గారు.. సింగీతం గారు ఎన్నో విషయాలు నేర్పించారు. వారి నుండి నేర్చుకున్న పరిజ్ఞానంతో సినిమాలు చేస్తున్నాను. ప్రతి రోజు ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలని భావిస్తాను అన్నాడు.అదే సమయంలో యువ దర్శకులను ఉద్దేశించి మేము ఎప్పుడో 30 ఏళ్ల క్రితం తీసిన చేసిన క్లాసిక్ సినిమాల గురించి ఆలోచించడం మానేసి కొత్తగా క్లాసిక్ సినిమాలను ఎలా తెరకెక్కించాలనే విషయాన్ని ఆలోచించండి అంటూ సూచించాడు. ప్రతి ఒక్క యువ దర్శకుడు కూడా కొత్త విషయాలను తెలుసుకునేందుకు కొత్తగా సినిమాను తెరకెక్కించేందుకు ప్రయత్నించాలంటూ కమల్ హాసన్ సూచించాడు. యువ దర్శకులు పాత సినిమాలను పట్టుకుని చర్చించుకోవడం మానేసి కొత్తగా క్లాసిక్ లను సృష్టించాల్సిన సమయం అంటూ కమల్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. తన సుదీర్ఘ సినీ చరిత్రలో ఎన్నో అద్భుత విజయాలు.. ప్రయోగాలు.. గౌరవాలు దక్కించుకున్న కమల్ హాసన్ తాను ఇంకా ఒక విద్యార్థినే అంటూ చెప్పుకోవడం ఆయన అనుకువకు నిదర్శణం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com